

ఇచ్చిన హామీలు మరిచిన చరిత్ర నీది.. జగన్‌పై మంత్రి నిమ్మల ధ్వజం

Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక



విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749

7013007309



ప్రచురణ : కర్నూలు, అనంతపురం | సంపుటి : 03 | సంచిక : 300 | పేజీలు : 08, | వెల రూ. 4 రూ/ | గురువారం 28- 05 - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad,


# రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యం పాలనలో దూకుడు చూపిస్తాం

- మహానాడులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మహానాడు వేదికగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన చంద్రబాబు
- ఎన్నికల నేపథ్యంలో హైబ్రిడ్ పద్ధతిలో మహానాడు నిర్వహణ
- టీడీపీ కార్యకర్తల త్యాగాలను, పోరాటాలను గుర్తు చేసుకున్న సీఎం
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే బీజేపీ, జనసేనతో పొత్తు అని స్పష్టీకరణ
- పాలనలో దూకుడుగా, ప్రగతిశీలంగా ముందుకు వెళతామని వెల్లడి



అమరావతి :

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా పార్టీ శ్రేణులకు, ప్రజలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పాలనలో దూకుడుగా, ప్రగతిశీలంగా ముందుకు వెళుతుందని ఆయన ఉద్ఘాటించారు. ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించిన మహానాడులో ఆయన వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. "మీటింగ్ మోడల్ మారిందే తప్ప, మహానాడు విధానం మారలేదు. వాహనాల హోరు తగ్గిందేమో కానీ, కార్యకర్తల్లో జోరు తగ్గలేదు" అంటూ ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు.గత ఐదేళ్లలో పార్టీ ఎదుర్కొన్న కష్టాలను, కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు ఉద్వేగంగా గుర్తుచేసుకున్నారు. దాడులు, హింస, అక్రమ కేసులు, వేధింపులు ఎదురైనా టీడీపీ వెనకడుగు వేయలేదని అన్నారు. "నరహంతకులు పీకలు కోస్తున్నా మన కార్యకర్తలు జెండాను వీడలేదు. - మిగతా 2 లో

# చంద్రబాబును ఎదుర్కోవాలి.. ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరాలి


- స్థానిక ఎన్నికలపై జగన్ ఫోకస్
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు
- ఏకగ్రీవ ఎన్నిక జరిగితే నియోజకవర్గ ఇంఛార్జి వైఫల్యంగా పరిగణిస్తానని హెచ్చరిక
- ప్రభుత్వ వైఫల్యాలపై 'వెన్నుపోటు రెండేళ్లు' బుక్‌లెట్‌ను ఇంటింటా పంచాలని ఆదేశం
- ఎస్సీలు బలంగా ఉన్నచోట వారినే అభ్యర్థులుగా నిలపాలని సూచన



అమరావతి :


ఏపీలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత జగన్ పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేసే క్రమంలో నియోజకవర్గ ఇంఛార్జిలకు ఆయన తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఏ నియోజకవర్గంలోనైనా, ఏ ఒక్క స్థానంలోనైనా ఎన్నిక ఏకగ్రీవమైతే, దానిని పూర్తిగా ఆ ఇంఛార్జి వైఫల్యంగానే పరిగణిస్తానని తేల్చిచెప్పారు.తాడేపల్లిలోని - మిగతా 2 లో

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తాం




- మహానాడులో నారా లోకేశ్ చేసిన 'భారీ ప్రకటన' ఇదే!
- టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహానాడులో తొలి ప్రసంగం చేసిన నారా లోకేశ్
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని అధికారికంగా ప్రకటన
- చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన అభివృద్ధి అని వ్యాఖ్య

## మెగా డీఎస్సీపై దుష్ప్రచారం చేసేవారిపై క్రిమినల్ కేసులు




- పరువు నష్టం నోటీసులు: ఏపీ విద్యాశాఖ హెచ్చరిక
- నిరాధార ఆరోపణలు చేసినవారు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- 15,941 పోస్టుల భర్తీ అత్యంత పారదర్శకంగా జరిగిందన్న ప్రభుత్వం
- పేపర్ లీక్, అక్రమ ఎంపికల ఆరోపణలను ఖండించిన విద్యాశాఖ

## దేశ సరిహద్దులలో అక్రమ నిర్మాణాలు కూల్చేయాలి



- సరిహద్దులకు 15 కి.మీ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చేయాలి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- ఈ అంశంలో జీరో టోలరెన్స్ విధానాన్ని అమలు చేయాలన్న అమిత్ షా
- సరిహద్దు జిల్లాల కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం

ఢిల్లీ :

దేశ సరిహద్దులకు 15 కిలోమీటర్ల పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలన్నీ కూల్చివేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు. ఈ అంశంలో రాజీలేని విధానాన్ని అమలు చేయాలన్నారు. రాజస్థాన్‌లోని భారత్-పాక్ సరిహద్దు జిల్లాల్లో భద్రతా పరిస్థితులపై అమిత్ షా ఉన్నతస్థాయి - మిగతా 2 లో

## పినరయి విజయన్ ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత




# ప్రధాని మోదీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

- ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారి
- మోదీతో విజయ్ భేటీ- తమిళనాడుకు మౌలిక, సంక్షేమ పథకాలకు, ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి



ఢిల్లీ :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సమావేశమయ్యారు. సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత టీవీకే అధినేత ఢిల్లీకి అధికారిక పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన విజయ్ తమిళనాడుకు సంబంధించిన సంక్షేమం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వాలని ప్రధానికి వినతిపత్రాన్ని విజయ్ సమర్పించారు. మేకెదాటు జల వివాదం పరిష్కారానికి కృషి చేయాలని మోదీకి విజయ్ ప్రధానంగా విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. తాగునీటి అవసరాల పేరుతో - మిగతా 2 లో




## గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతల బాహాబాహీ

- కిందపడిన ఫిరోజ్‌ఖాన్
- ప్రోటోకాల్ విషయంలో ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ మధ్య ఘర్షణ
- అజారుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం
- అడ్డుకునేందుకు ప్రయత్నించిన వీహెచ్‌ను నెట్టివేసే యత్నం
- ఇది తమ ఫ్యామిలీ విషయమన్న ఫిరోజ్ ఖాన్

## హైదరాబాద్‌లో జలమండలి షాక్




- మంచినీటిని వృథా చేశారంటూ రూ.10 వేల జరిమానా
- తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించినందుకు చర్య
- బంజారాహిల్స్‌లోని రోడ్డు నెంబర్ 12లో ఘటన
- తాగునీటితో దుకాణ ప్రాంగణాన్ని కడిగిన వ్యక్తికి జరిమానా

హైదరాబాద్ :

హైదరాబాద్‌లో మంచినీటిని వృథా చేసినందుకు జలమండలి ఒక వ్యక్తికి రూ.10 వేల జరిమానా విధించింది. తాగునీటిని ఇతర అవసరాలకు ఉపయోగించినందుకు గాను అధికారులు ఈ చర్య తీసుకున్నారు. బంజారాహిల్స్‌లోని రోడ్డు నెంబర్ 12లో ఆరెంజ్ ట్రీ ఫర్నీచర్ దుకాణం వద్ద ఈ ఘటన జరిగింది. తాగునీటితో ఒక వ్యక్తి - మిగతా 2 లో

# తుమ్మిడిహట్టిపై చర్చించేందుకు సిద్ధం

- మహారాష్ట్ర సీఎంకు రేవంత్‌రెడ్డి లేఖ
- తుమ్మిడిహట్టి బ్యారేజీపై మహారాష్ట్ర సీఎంకు రేవంత్‌రెడ్డి లేఖ
- తుమ్మిడిహట్టిపై మహారాష్ట్రతో చర్చించేందుకు సిద్ధమని సీఎం లేఖ
- తెలంగాణ ప్రతినిధులకు మహారాష్ట్ర సమయం ఇవ్వాలని కోరిన సీఎం



హైదరాబాద్ :

తుమ్మిడిహెట్టి బ్యారేజ్ ఎత్తు, నిర్మాణంపై మహారాష్ట్రతో చర్చించేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు లేఖ రాశారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందంతో సమావేశానికి సమయమివ్వాలని, అనుకూలమైన తేదీని త్వరగా ఖరారు చేయాలని రేవంత్ కోరారు.తుమ్మిడిహట్టి ఎత్తుపై మహారాష్ట్రతో చర్చించాల్సిన అవసరం ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి గతంలో 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని గుర్తు - మిగతా 2 లో

# సంపాదకీయం

## కాలుష్యంపై సమితి పోరు

వాతావరణ స్థితిగతులు మారి, పెను ముప్పు ముంచుకొస్తున్నా చాలా దేశాలు కళ్లు మూసుకున్నాయని గురువారం వాతావరణంపై జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం తేటతెల్లం చేసింది. నిరుడు జూలైలో అంతర్జాతీయ న్యాయస్థానం(ఐసీజే) వాతావరణంపై వెలువరించిన తీర్పును సమర్థిస్తూ చేసిన తీర్మానానికి 144 దేశాలు అనుకూలంగా ఓటేశాయి. కానీ శిలాజ ఇంధనాలతో, తప్పుడు అభివృద్ధి నమూనాలతో కాలుష్యానికి కారణమవుతున్న అమెరికా, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు ఆ తీర్మానాన్ని వ్యతిరేకించాయి. మన దేశంతోపాటు 28 దేశాలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. 2015 నాటి పారిస్ ఒడంబడిక వివిధ దేశాలు ఏమేరకు ఉద్గారాలు తగ్గించుకోవాలో నిర్దేశించినా అదంతా స్వచ్ఛందంగా అమలు చేసేది మాత్రమే. కానీ తాజా తీర్మానంతో ఆ అమలు చట్టపరమైన విధిగా మారింది. అయితే దాన్ని నిర్వర్తించమని ఒత్తిడి తెచ్చేవారెవరు?వాతావరణ మార్పులకు దారితీసే విధానాలను అవలంబించటం చట్టవిరుద్ధమనీ, అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఉద్గారాలను తగ్గించి, తన పౌరులకూ, ఇరుగు పొరుగు దేశాలకూ ముప్పు ఏర్పడకుండా చూడాల్సిన కనీస బాధ్యత ప్రతి దేశానికీ ఉంటుందనీ ఐసీజే తన తీర్పులో చెప్పింది. లాభార్జనపై మాత్రమే దృష్టి పెట్టే దేశాలవల్ల ప్రజల జీవించే హక్కు, ఆరోగ్యం, ఆహారం, ఇతరేతర జీవనప్రమాణాలు దెబ్బతింటున్నాయని గుర్తుచేసింది. దురదృష్టమేమంటే ఐసీజే తీర్పుల్ని పాటించితీరాలన్న నియమం లేదు. అవి కేవలం నైతికబాధ్యతను మాత్రమే గుర్తుచేస్తాయి.ఆయా దేశాల ప్రజలు తమ ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి తప్ప ఇతరత్రా మార్గాల్లో చర్యలకు అవకాశం లేదు. ఐక్యరాజ్యసమితి తీర్మానాలకూ ఇదే వర్తిస్తుంది. ఏడాది కాలవ్యవధిలో పాకిస్తాన్, కాంగో, ఆస్ట్రియా, మధ్య యూరొప్ దేశాల్లో భారీ వరదలు సంభవించాయి. గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ ఈ స్థాయి వరదలు రాలేదని చెబుతున్నారు. అమెరికాలో కూడా మధ్య, దక్షిణ రాష్ట్రాలు రికార్డు స్థాయిలో టార్నెడోలు చవిచూశాయి. వేలాది ఇళ్లు నేలమట్టంకాగా, జనం బిక్కుబిక్కుమంటూ గడిపారు. పసిఫిక్ ద్వీపకల్ప దేశాలది తీరని వ్యథ. ముఖ్యంగా వనౌటు, తువాలు దేశాలకు ప్రకృతి వైపరీత్యాల సంగతలావుంచి అసలు తమ భూభాగమే కనుమరుగైపోతుందన్న భయం పట్టుకుంది. ఇప్పటికే అక్కడి భూగర్భ జలాలు ఉప్పుగా మారి, తాగునీరు లభ్యత పడిపోయింది. వ్యవసాయం సాగక జనం వలసపోతున్నారు. ఇవన్నీ చాలవన్నట్టు ఇప్పుడు పసిఫిక్ మహాసముద్రంలో వేగంగా బలపడుతున్న సూపర్ ఎల్‌నినో అన్ని దేశాలనూ వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయనీ, కరువుకాటకాలు, పెను వర్షాలు, వరదలు జనావాసాలను ముంచెత్తనున్నాయనీ వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. భూగోళానికి ఉత్తర భాగంలో ఉండటంవల్ల నార్వే, ఫిన్లాండ్, స్వీడన్‌వంటి స్కాండినేవియన్ దేశాలకు వేడి బెడద పెద్దగా ఉండదు. వీటికి ప్రామాణికమైన విపత్తు నిర్వహణ వ్యవస్థలుండటంవల్ల వాతావరణ మార్పుల్ని తట్టుకోగలుగుతున్నాయి. స్విట్జర్లాండ్, డెన్మార్క్, సింగపూర్, న్యూజిలాండ్, ఆస్ట్రేలి యాలు సైతం వాటివాటి భౌగోళిక స్థానాలవల్లా, పకడ్బందీ చర్యలవల్లా సురక్షితమే. కానీ భూతాపోన్నతి పెరిగి, ప్రకృతి వైపరీత్యాలు చుట్టుముట్టి, మెజారిటీ దేశాలు సంక్షోభంలో పడి ఆహారగొలుసు దెబ్బతింటే అందరికీ ప్రమాదమే.అందుకే సమస్య అందరిదీ. అయితే సమితి తీర్మానం అన్ని దేశాల వాదనలనూ పరిగణనలోకి తీసుకోవాల్సింది. శతాబ్దాలుగా పారిశ్రామికీకరణతో వాతావరణాన్ని దెబ్బతీస్తూ, ఇప్పటికీ ఎలాంటి బాధ్యతకూ సిద్ధపడని అభివృద్ధి చెందిన దేశాలనూ... హరిత ఇంధన వ్యవస్థల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న వర్ధమాన దేశాలనూ ఒకేగాటన కట్టడం, ఉద్గారాల తగ్గింపునకు అవసరమైన సాంకేతికతలను చవగ్గా అందించేందుకు సంసిద్ధంకాని దేశాలను పల్లెత్తు మాట అనకపోవడం తీర్మానం లోపం. అందుకే మన దేశమూ, మరికొన్ని దేశాలూ ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. మొత్తానికి పాశ్చాత్య దేశాల్లో సైతం వాతావరణ మార్పులపై గుబులు మొదలైందని తీర్మానంపై జరిగిన ఓటింగ్ నిరూపించింది. ఎలా చూసినా ఇది మంచి పరిణామం అని చెప్పాలి.

## ఇచ్చిన హామీలు మరిచిన చరిత్ర నీది..
## జగన్‌పై మంత్రి నిమ్మల ధ్వజం


ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ జగన్ పూర్తిగా పక్కన పెట్టారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన పరిపాలనా దక్షతతో అటు సంక్షేమానికి, ఇటు అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం వల్ల వెంటిలేటర్ మీదకు వెళ్లిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 24 నెలల కాలంలోనే చంద్రబాబు మళ్లీ గాడిలో పెట్టారని కొనియాడారు.

# మెగా డీఎస్సీపై దుష్ప్రచారం చేసేవారిపై క్రిమినల్ కేసులు

**మొదటిపేజీ తరువాయి -** ఏపీలో గతేడాది నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలకు పాఠశాల విద్యాశాఖ సిద్ధమైంది. నిరాధార ఆరోపణలతో సమాజంలో గందరగోళం సృష్టిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు, పరువు నష్టం నోటీసులు జారీ చేయనున్నట్లు ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించింది. తప్పుడు ప్రచారం చేసిన మీడియా, సోషల్ మీడియా, పలువురు వ్యక్తులు తక్షణమే విద్యాశాఖకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది.మెగా డీఎస్సీ-2025 నియామక ప్రక్రియ వంద శాతం పారదర్శకంగా జరిగిందని, అభ్యర్థులు ఎలాంటి వదంతులను నమ్మవద్దని విద్యాశాఖ స్పష్టం చేసింది. "రాష్ట్రంలో మొత్తం 15,941 పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రభుత్వ ఉత్తర్వులు, నియామక నిబంధనలతో పాటు రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగానే జరిగింది. ముఖ్యంగా హారిజాంటల్ రిజర్వేషన్ అమలుపై కనీస అవగాహన లేకుండా కొందరు ఆరోపణలు చేస్తున్నారు. ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని, మెరిట్ జాబితాలు ప్రచురించలేదని, అక్రమ ఎంపికలు జరిగాయని ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ప్రచారం చేస్తున్నారు" అని విద్యాశాఖ తన ప్రకటనలో పేర్కొంది.ప్రతి దశలోనూ పారదర్శకత, డిజిటల్ భద్రత, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని పటిష్ఠంగా అమలు చేశామని ప్రభుత్వం పేర్కొంది. మెరిట్, ఎంపిక జాబితాలతో పాటు అన్ని వివరాలను నోటీపై చేసిన విధానం ప్రకారమే పారదర్శకంగా ప్రచురించామని, ఎంపిక ప్రక్రియ మొత్తం కేవలం మెరిట్, రిజర్వేషన్ రోస్టర్ ఆధారంగా అత్యంత సురక్షితమైన డిజిటల్ విధానంలోనే నిర్వహించామని వివరించింది.ఈ అబద్ధపు ప్రచారాలు అభ్యర్థుల్లో అనవసర ఆందోళనలు రేకెత్తించడమే కాకుండా విద్యాశాఖ ప్రతిష్టకు, నియామక ప్రక్రియ విశ్వసనీయతకు భంగం కలిగిస్తున్నాయని, దీనిని తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపింది. ప్రభుత్వం చేపట్టే అన్ని నియామక ప్రక్రియల్లో పారదర్శకత, నిష్పక్షపాతానికి కట్టుబడి ఉంటామని, అభ్యర్థులు ఇలాంటి తప్పుడు వార్తలను నమ్మి ఆందోళన చెందవద్దని పాఠశాల విద్యాశాఖ సూచించింది.

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తాం

**మొదటిపేజీ తరువాయి -** తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తన తొలి మహానాడు ప్రసంగం సందర్భంగా నారా లోకేశ్ కీలక ప్రకటన చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు మహానాడులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భారీ ప్రకటన చేయబోతున్నట్టు ముందుగానే ఆయన ఎక్స్ వేదికగా ప్రకటించిన సంగతి



తెలిసిందే. చెప్పినట్టుగానే ఆయన భారీ ప్రకటన చేశారు. మహిళలు, యువతకు పార్టీలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.నూతన హోదాలో తొలిసారి మహానాడు ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించిన లోకేశ్... మహిళా సాధికారతపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. "పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు పాసైనా, అవ్వకపోయినా... రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ తరపున మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం" అని లోకేశ్ సంచలన ప్రకటన చేశారు. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని నమ్మిన పార్టీ టీడీపీ అని, అందుకు కట్టుబడి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.నారా లోకేశ్ చేసిన ఈ భారీ అధికారిక ప్రకటనతో మహానాడు సభ ప్రాంగణంలో ఒక్కసారిగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. అంతకుముందు నుంచే లోకేశ్ చేయబోయే ప్రకటనపై రాజకీయ వర్గాల్లో నెలకొన్న ఉత్కంఠకు ఈ నిర్ణయంతో తెరపడింది. పార్టీలో యువతకు, మహిళలకు పెద్దపీట వేయడం ద్వారా రాబోయే కాలంలో సరికొత్త నాయకత్వాన్ని తయారుచేస్తామని లోకేశ్ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు.

## చంద్రబాబును ఎదుర్కోవాలి..
## ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరాలి



**మొదటిపేజీ తరువాయి -** వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, సమన్వయకర్తలు, ఇంఛార్జిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ కుట్రలను ఎదుర్కొని ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. "ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగిందంటే మాత్రం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటా. ఇది మళ్లీ మళ్లీ చెబుతున్నా. అలా జరిగితే అది నియోజకవర్గ ఇంఛార్జి ఫెయిల్యూర్‌గానే భావిస్తా" అని జగన్ స్పష్టం చేశారు.అభ్యర్థుల ఎంపిక, వారికి ఇవ్వాల్సిన భరోసాపై కూడా జగన్ దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఎస్సీలు బలంగా ఉన్న గ్రామాల్లో వారి నుంచే అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ, ఇంఛార్జి అండగా ఉన్నారనే ధైర్యాన్ని కల్పించాలని, అలా చేస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో వారు మనకు అండగా నిలుస్తారని వివరించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తించి, ఎన్నికల బరిలోకి దింపాలని ఆదేశించారు.చంద్రబాబు ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ నేతలకు సూచించారు. ఇందుకోసం 'వెన్నుపోటు రెండేళ్లు' పేరుతో రూపొందించిన బుక్‌లెట్‌ను ప్రతి ఇంటికీ చేరవేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లోపాలపై ఇంటింటా చర్చ జరిగేలా చేయడం ద్వారా ప్రజలే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని నేతలకు స్పష్టం చేశారు.

# దేశ సరిహద్దులలో అక్రమ నిర్మాణాలు కూల్చేయాలి

**మొదటిపేజీ తరువాయి -** సమావేశం నిర్వహించారు. దీనికి రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మతో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సరిహద్దు ప్రాంతాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఆయా జిల్లా కలెక్టర్లకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది.అలాగే సరిహద్దు ప్రాంతాల్లోని అన్ని బ్యాంకింగ్ లావాదేవీల్లో చట్టపరమైన, ఆర్థికపరమైన నిబంధనల అమలును పర్యవేక్షించాలని కేంద్ర హోంశాఖ పేర్కొంది. పెద్ద పెద్ద వ్యాపార సంస్థలను తనిఖీ చేసి, వాటికి అందుతున్న నిధుల మూలాలను పరిశీలించాలని తెలిపింది. మ్యూల్ అకౌంట్లు, నకిలీ కంపెనీ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ ఉండాలని సూచించింది. నకిలీ ఆధార్ కార్డులను గుర్తించడంతో పాటు సరిహద్దుల గుండా జరిగే స్మగ్లింగ్‌ను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్లను హోంశాఖ ఆదేశించింది. సరిహద్దు జిల్లాల్లో జరుగుతున్న నేరాలు, డ్రగ్స్ మహమ్మారి వెనుక ఉన్న నెట్‌వర్క్‌లపై లోతైన అధ్యయనం చేయాలని సూచించింది. ఈ సమస్యలు మళ్లీ తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలను అన్వేషించాలని స్పష్టం చేసింది. సరిహద్దు జిల్లాల జనాభాకు మద్దతుగా నిలవడానికి, మౌలిక సదుపాయాల కొరతను తీర్చడానికి వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా అమలు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తన ప్రకటనలో తెలిపింది.ప్రతి సరిహద్దు



జిల్లాకు పౌరులు, ప్రభుత్వ యంత్రాంగం, భద్రతా సంస్థలతో కూడిన 360-డిగ్రీల భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయాలని అమిత్? షా చెప్పారు. ముఖ్యంగా అంతర్గత సరిహద్దులకు 15 కిలోమీటర్ల పరిధిలో అక్రమ నిర్మాణాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని, అటువంటి నిర్మాణాలన్నింటినీ కూల్చివేయాలని హోం మంత్రి పిలుపునిచ్చారు. చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, ఆక్రమణలు, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఇతర సరిహద్దు నేరాల వంటి సమస్యలను పరిష్కరించడానికి బీఎస్ఎఫ్, సీబీడీటీ, ఎన్‌సీబీ, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యంతో సరిహద్దు నిర్వహణకు సమన్వయ విధానం అవసరమన్నారు. ఈ సమావేశంలో సరిహద్దు గ్రామాల్లో అన్ని ప్రభుత్వ పథకాలు నూటికి నూరు శాతం అందేలా చూడాలని అమిత్? షా ఆదేశించారు. అలాగే సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి '1930' కాల్ సెంటర్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ అంశాలపై రెండు నెలల తర్వాత తిరిగి సమీక్ష, అభిప్రాయ సేకరణ చేపడుతారని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలు ఫలిత ఆధారిత చర్యలను నిర్ధారించుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.అక్రమ వలసల ప్రభావం ఇప్పుడు కేవలం సరిహద్దు ప్రాంతాలకే పరిమితం కాలేదని కేంద్ర హోంశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వాటి ప్రభావం పట్టణ కేంద్రాలు, పారిశ్రామిక కారిడార్లు, గిరిజన ప్రాంతాలు, ఇతర సామాజికంగా, ఆర్థికంగా సున్నితమైన ప్రాంతాల వరకు విస్తరించిందని ఒక ప్రభుత్వ నోటిఫికేషన్ పేర్కొంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నవోలేకర్ నేతృత్వంలో జనాభా మార్పులపై ఉన్నత స్థాయి కమిటీ (హెచ్ఎల్‌సిడిసి) ఏర్పాటు చేసింది. ఢిల్లీ కేంద్రంగా పనిచేసే ఈ కమిటీలో సెన్సస్ కమిషనర్‌తో పాటు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ఏడాదిలోగా తన నివేదికను సమర్పిస్తుంది. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జాయింట్ సెక్రటరీ (విదేశీయులు-1) ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని అమిత్? షా చెప్పారు.

## పినరయి విజయన్ ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత

**కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ ఇంటి వద్ద హై టెన్షన్**

**ఈడీ సోదాలు ముగిశాక అధికారుల వాహనాలపై సీపీఎం కార్యకర్తల దాడి**

**దాడిలో మూడు వాహనాలు ధ్వంసం, పలువురికి గాయాలు**

**పోలీసుల తీరుపై విమర్శలు, పలువురు నిరసనకారుల అరెస్ట్**



**మొదటిపేజీ తరువాయి -** కేరళలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం సీనియర్ నేత పినరయి విజయన్ అద్దెకు ఉంటున్న నివాసం వద్ద బుధవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సోదాలు ముగించుకుని వెళుతున్న సమయంలో వారి వాహనాలపై సీపీఎం కార్యకర్తలు, సానుభూతిపరులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో మూడు వాహనాలు ధ్వంసం కాగా, పలువురికి గాయాలయ్యాయి.సీఎంఆర్ఎల్-ఎక్సాలాజిక్ ఆర్థిక లావాదేవీల కేసుకు సంబంధించి ఈడీ అధికారులు విజయన్ నివాసంలో సోదాలు నిర్వహించారు. సోదాలు ముగిశాక అధికారులు తమ కాన్వాయ్‌లో బయలుదేరగా, అప్పటికే అక్కడ గుమిగూడిన సీపీఎం కార్యకర్తలు వారిని అడ్డగించారు. ఆగ్రహంతో కర్రలు, రాళ్లతో వాహనాలపై దాడి చేసి అద్దాలు పగలగొట్టారు.ఈ దాడిలో ఒక డ్రైవర్ కంటికి గాజు పెంకులు తగలడంతో తీవ్ర గాయమైంది. మరో డ్రైవర్‌తో పాటు, కొందరు కేంద్ర భద్రతా సిబ్బంది, పోలీసులు కూడా స్వల్పంగా గాయపడ్డారు. సీపీఎం సీనియర్ నాయకులు అక్కడే ఉన్నప్పటికీ ఈ దాడి జరగడం గమనార్హం.ఘటన జరిగినప్పుడు పోలీసులు మొదట ప్రేక్షకపాత్ర వహించారనే విమర్శలు వస్తున్నాయి. ఈడీ అధికారులు ఎలాగోలా అక్కడి నుంచి తప్పించుకుని, సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు రంగంలోకి దిగి దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయడం ప్రారంభించారు. అరెస్టు నుంచి తప్పించుకోవడానికి కొందరు కార్యకర్తలు సమీపంలోని పార్టీ కార్యాలయంలోకి పరుగులు తీయగా, పోలీసులు ఆ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. ఈ ఘటనతో రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

# రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యం..
# పాలనలో దూకుడు చూపిస్తాం

**మొదటిపేజీ తరువాయి -** చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా 'జై చంద్రబాబు, జై తెలుగుదేశం' అంటూ అమరుడయ్యారు. ఆ స్ఫూర్తి కలకాలం నిలుస్తుంది" అని ఆయన నివాళులర్పించారు. తనను అక్రమంగా జైల్లో పెట్టారని, లోకేశ్ యువగళం పాదయాత్రను అడ్డుకున్నారని, అయినా ప్రజాస్వామ్యం కోసం టీడీపీ నిలబడిందని వివరించారు.టీడీపీ ఆవిర్భావం, సిద్ధాంతాలను చంద్రబాబు పునరుద్ఘాటించారు. "కూడు, గూడు, నీడ వంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించింది. జాతీయ జెండా దేశానికి గౌరవం అయితే, పసుపు జెండా తెలుగువారి ఆత్మగౌరవం" అని ఆయన అభివర్ణించారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై టీడీపీ నిరంతరం పోరాటం చేస్తోందని, ప్రజల్లో ఆదరణ చెక్కుచెదరలేదని తెలిపారు. బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నామని, ప్రజలు ఆ బాధ్యతను తమకు అప్పగించారని అన్నారు.మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. గతంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పిస్తే, నేడు 'తల్లికి వందనం' వంటి పథకాలతో వారి గౌరవాన్ని పెంచుతున్నామన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు టీడీపీ పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ప్రధాని మోదీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

**మొదటిపేజీ తరువాయి -** కావేరీ నదిపై కర్ణాటక ప్రభుత్వం మేకెదాటు ఆనకట్ట నిర్మించతలపెట్టింది. ఈ ప్రాజెక్టుతో తమకు వచ్చే కావేరీ నది నీరు తగ్గిపోతుందని తమిళనాడు చెబుతోంది. మేకెదాటు కోసం కర్ణాటక పంపే ప్రతిపాదనలు తిరస్కరించాలని మోదీని విజయ్ కోరారు. హస్తిన పర్యటనలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోనూ విజయ్ సమావేశమయ్యే అవకాశం ఉంది.

## తుమ్మిడిహట్టిపై చర్చించేందుకు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి -** చేశారు. 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ వల్ల ఉత్తర తెలంగాణ నీటి అవసరాలు తీరవని తెలిపారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీళ్లొస్తాయని, ఎఫ్ఆర్ఎల్ పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువేనని రేవంత్ లేఖలో పేర్కొన్నారు.

## గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతల బాహాబాహీ

**మొదటిపేజీ తరువాయి -** కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం రసాభాసగా మారింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ముందే నేతలు ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ ఘర్షణపడ్డారు. ఉస్మాన్ నెట్టివేయడంతో ఫిరోజ్ ఖాన్ కిందపడ్డారు. ప్రోటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజారుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది.ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వి. హనుమంతరావు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఆయనను కూడా నెట్టివేసేలా వారి తీరు ఉండటంతో మిగిలిన వారు అడ్డుకున్నారు. ఈ పరిణామంతో అజారుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.కుర్చీ విషయంలో చిన్న మిస్ అండర్‌స్టాండింగ్ వల్ల గొడవ జరిగిందని ఫిరోజ్ ఖాన్ తెలిపారు. మంత్రి పక్కన కూర్చోవాలని అందరూ అనుకున్నారని పేర్కొన్నారు. ఉస్మాన్ తనకు పెద్దన్నలాంటివాడని పేర్కొన్నారు. ఇది తమ కుటుంబ విషయమని స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో జలమండలి షాక్

**మొదటిపేజీ తరువాయి -** దుకాణ ప్రాంగణాన్ని కడిగాడు. తనిఖీల సందర్భంగా జలమండలి అధికారులు దీనిని గుర్తించారు.స్వయంగా రంగంలోకి దిగిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంచినీటిని వృథా చేస్తున్న వ్యక్తిని గుర్తించి అక్కడికక్కడే రూ.10 వేల జరిమానా విధించారు. ఈ క్రమంలో నగర ప్రజలకు జలమండలి అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.తాగునీటిని కేవలం తాగడానికి, గృహ అవసరాలకు మాత్రమే వినియోగించాలని సూచించారు. రోడ్లు, ఇళ్ళు, వాహనాలు కడగడానికి ఉపయోగించకూడదని అన్నారు. నీటి వృథాను అరికట్టడంలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవని జలమండలి హెచ్చరించింది.

# బండి భగీరథ్ ను జైలు నుంచి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు

**మైనర్ బాలికను లైంగికంగా వేధించాడంటూ కేసు**

**చర్లపల్లి జైలు నుంచి భగీరథ్ ను కస్టడీలోకి తీసుకున్న పోలీసులు**

**కూకట్‌పల్లి డీసీపీ పర్యవేక్షణలో జరుగుతున్న విచారణ**

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు ఈరోజు ఉదయం కస్టడీలోకి తీసుకున్నారు. ఈ కేసులో మరింత లోతుగా విచారణ జరిపి, మరిన్ని కీలక వివరాలు రాబట్టేందుకు పేట్ బషీరాబాద్ పోలీసులు కోర్టును ఆశ్రయించగా... న్యాయస్థానం మూడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం పోలీసులు చర్లపల్లి కేంద్ర కారాగారానికి చేరుకుని, భగీరథ్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు.ముందుగా నిందితుడికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, భారీ భద్రత నడుమ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విచారణ ప్రక్రియ అంతా కూకట్‌పల్లి డీసీపీ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతోంది. బాధితురాలి స్టేట్‌మెంట్ ఆధారంగా పోలీసులు మరిన్ని సెక్షన్లను చేర్చిన నేపథ్యంలో, ఈ మూడు రోజుల కస్టడీ విచారణ అత్యంత కీలకంగా మారనుంది.



# కర్నూలు వైసీపీలో వర్గ పోరు





కర్నూలు ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : కర్నూలు వైసీపీ లో వర్గపోరు తారాస్థాయికి చేరింది. రెండు రోజులుగా సామాజిక మధ్యమాల్లో కర్నూలు సిటీ వైసీపీ అధ్యక్షుడు అహ్మద్ ఆలీఖాన్, ఐటిడీపీ జిల్లా అధ్యక్షుడు గట్టు తిలక్ మాట్లాడిన సంభాషణలు వైరల్ మారాయి. ఈ సంభాషణ లో వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ.మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా అహ్మద్ ఆలీఖాన్ మాట్లాడినట్లు ఉంది. దీంతో తెలుగు దేశం పార్టీ నాయకుల కన్న వైసీపీ వాళ్లే తనపై వ్యతిరేకంగా సోషల్ మీడియాలో తనకు వ్యతిరేకంగా అసభ్యంగా ఫోస్టులు పెట్టారని అహ్మద్ ఆలీ ఖాన్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈవిషయంలో జిల్లా అధ్యక్షుడు ఎస్వీ. మోహన్ రెడ్డికి ఫోన్ చేసిన ఎత్తలేదని ఆలీ ఖాన్ తెలిపారు. ఎస్వీ మోహన్ రెడ్డి అనుచరులు తనపై తన కుటుంబం పై అసభ్యంగా ఫోస్టులు పెట్టడం తనకు ఇబ్బంది పెట్టిందన్నారు. కర్నూలు లో మైనారిటీ నాయకులు ఎదగకుండా ఎస్వీ. మోహన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని అహ్మద్ ఆలీ ఖాన్ అన్నారు. ఇన్ని రోజులు ఎన్ని అవమానాలు చేసిన భరించానని ఇకపై అలా ఉండదన్నారు. రేపటి నుంచి ఇంటింటికి తిరిగి తన సత్తా ఎంటో చూపిస్తానన్నారు.

## ప్రీతిబాయ్ కేసు విషయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అండగా ఉన్నారు



కర్నూల్ ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : కర్నూలు ప్రీతీబాయ్ కేసు విషయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో అండగా ఉన్నారని కర్నూలు జనసేన ఇంచార్జ్ అర్షద్ అన్నారు. కర్నూలు లోని ఓ ప్రైవేటు హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో అర్షద్ మాట్లాడుతూ ప్రీతీబాయ్ విషయంలో న్యాయం జరగాలని కర్నూలు లో పవన్ కళ్యాణ్ భారీ ర్యాలీ మరియు బహిరంగ సభ నిర్వహించారన్నారు. ప్రీతీబాయ్ తల్లిదండ్రులకు అన్ని విధాల కర్నూలు జిల్లా జనసేన నాయకులు అండగా ఉన్నామన్నారు. వైసీపీ హాయంలో ప్రీతీబాయ్ కేసులో ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. తనపై ఏడు కేసు లు పెట్టి వేధించారని అర్షద్ తెలిపారు. తనపై వేధింపులను బరించలేక తనభార్య ఆత్మహత్యయత్నం చేసుకుందన్నారు. జనసేన పోరాటం వల్లే ప్రీతీబాయ్ తల్లి దండ్రులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు అందాయని తెలిపారు. ప్రభుత్వం తరపున ఇప్పుడు కూడా కూటమి ప్రభుత్వం ప్రీతీబాయ్ తల్లిదండ్రులకు అండగా ఉందని న్యాయ వ్యవస్థ పరిధిలో ఉన్న కేసులో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అర్షద్ తెలిపారు. ఇంత చేసిన ఇప్పుడు ప్రీతీబాయ్ తల్లి పార్వతి భాయ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలవడం సరికాదన్నారు.

## ముగిసిన హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ శిక్షణ కార్యక్రమం






కర్నూలు ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందికి మానసిక ప్రశాంతత, ఆరోగ్య పరిరక్షణ కోసం హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల ప్రత్యేక మెడిటేషన్ శిక్షణ కార్యక్రమం మూడో రోజుతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధన చేశారు. పోలీసు విధుల్లో ఎదురయ్యే ఒత్తిడి, మానసిక ఆందోళనలను తగ్గించేందుకు యోగా, ధ్యానం ఎంతో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ తిక్కస్వామి, డీఐజీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పాయిపల్లికి రాత్రి బస్సు సౌకర్యం కల్పించాలి

**అచ్చంపేట డిపో మేనేజర్‌కు గ్రామ ప్రజల వినతి**



నాగర్ కర్నూల్ ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం అప్పాయిపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామానికి రాత్రి 9 గంటలకు రాత్రి బస బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ అచ్చంపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఉద్యోగ, వ్యాపార, వైద్య, విద్య మరియు ఇతర అత్యవసర అవసరాల నిమిత్తం ప్రతిరోజూ అనేక మంది రాత్రి సమయంలో ప్రయాణాలు చేయాల్సి వస్తోందని తెలిపారు. ప్రస్తుతం రాత్రి వేళల్లో సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు రాత్రి సమయంలో ప్రయాణించాల్సి వచ్చినప్పుడు అధిక చార్జీలు వసూలు చేసే ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు. అత్యవసర వైద్య అవసరాల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. అప్పాయిపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు కూడా ఈ బస్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. రాత్రి 9 గంటలకు బస్సు ఏర్పాటు చేస్తే ప్రజల ప్రయాణ కష్టాలు చాలా వరకు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నాం





**రెండేళ్లలో సాధించిన విజయాలు ప్రజలకు వివరించాలి.**

**కర్నూలులో మహానాడు కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ గుప్తా.**

కర్నూలు ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా తెలిపారు. ఈ రెండేళ్లలో సాధించిన విజయాలు ప్రజలకు తెలియజెప్పాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కర్నూలు నగరంలోని మౌర్య ఇన్‌లో జరిగిన మహానాడు కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ముందుగా దివంగత నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్న మహానాడు కార్యక్రమాన్ని నాయకులతో కలిసి వీక్షించారు. కర్నూలు నగరంలో మొత్తం 12 ప్రాంతాల్లో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేయాల్సిన పనులపై మహానాడులో చర్చిస్తామన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత క్యాడర్‌పై ఉందన్నారు. సంక్షోభం నేపథ్యంలో అన్ని జిల్లాల్లో, అన్ని ప్రాంతాల్లో వర్చువల్‌గా మహానాడు నిర్వహిస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అరాచకం ప్రజలకు తెలుసన్నారు. అయితే అప్పుడు, ఇప్పుడు అధికారులు ఒక్కరేనని.. నాయకుడు మాత్రమే మారాడన్నారు. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు వలనే రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. దేశంలో వచ్చే పెట్టుబడుల్లో 25శాతం ఏపీకి వస్తున్నాయన్నారు. కర్నూలు జిల్లాలో వలసలు నివారించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో ఓర్వకల్లులో జైరాజ్ స్టీల్ కంపెనీకి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని.. అయితే గత ప్రభుత్వంలో అనుమతులు ఆలస్యం చేయడం వల్ల జైరాజ్ కంపెనీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. తమ కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు మరో రూ.6వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు జైరాజ్ స్టీల్ కంపెనీ యాజమాన్యం ముందుకొచ్చిందన్నారు. ఇప్పటికే ఓర్వకల్లుకు అగస్త్య, రిలయన్స్ పెట్టుబడులు వచ్చాయన్నారు. సెమీ కండక్టర్ రంగంలో కేంద్ర ప్రభుత్వం 2.0 పాలసీ తీసుకొస్తే రూ.23వేల కోట్ల పెట్టుబడులు ఓర్వకల్లుకు వస్తాయన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్‌తో కలిసి కష్టపడి ఈ పెట్టుబడులు తీసుకొచ్చామని టీజీ భరత్ చెప్పారు. ప్రభుత్వం కంపెనీలతో చేసుకున్న ఎంఓయూలు గ్రౌండింగ్ అయ్యేలా తరచూ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. అయితే ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేందుకు వైసీపీ విష ప్రచారం చేస్తోందన్నారు. లేనిది ఉన్నట్లు సృష్టించడం వైసీపీ నైజం అన్నారు. ఆ పార్టీ అగ్ర నాయకత్వం ఎలా ఉంటే కింది స్థాయిలో కూడా నాయకులు అలాగే ఉంటారన్నారు. తమ తెలుగుదేశం పార్టీ పేరు చెబితేనే ఢిల్లీలో ఎంతో గౌరవం ఇస్తారన్నారు. టిడిపి లీడర్‌ని అని చెప్పుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఇలాగే కొనసాగితే అభివృద్ధి జరుగుతూనే ఉంటుందన్నారు. ఇక కర్నూలులో వైసీపీ పరిస్థితి ఎలా ఉందో సొంత పార్టీ నేత మాట్లాడిన ఆడియో లీక్ ద్వారా బయటపడిందన్నారు. వైసీపీ కుట్ర రాజకీయాలు ప్రజలకు తెలియజేయాలని ఆయన క్యాడర్‌ను కోరారు. కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని వార్డులు గెలిచేలా క్యాడర్ పనిచేయాలన్నారు. ప్రజల్లో మంచి పేరున్న నాయకుడికే కార్పొరేటర్‌గా టికెట్ ఇస్తామన్నారు. సర్వేలు చేసిన తర్వాతే అభ్యర్థి ఎన్నిక ఉంటుందన్నారు. ఇక నగరంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజీ నిర్మాణ పనులు ఎన్నో జరుగుతున్నాయన్నారు. ఇటీవల గాలివానతో భారీ వర్షం కురిస్తే యుద్ధ ప్రాతిపదికన అధికారులను పరుగులు పెట్టించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. తానెప్పుడూ కర్నూలు ప్రజలకు మేలు చేయాలనే ఆలోచిస్తానన్నారు. సి.క్యాంపు ప్రభుత్వ క్వార్టర్స్‌లో హైకోర్టు బెంచ్ వస్తుందన్నారు. తద్వారా నగరం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం నగరంలోని వివిధ క్లస్టర్లలో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమాలకు మంత్రి టీజీ భరత్ హాజరయ్యారు.

# ఇంటికన్నం దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్



కర్నూలు ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : కర్నూల్ పట్టణం ఉద్యోగ నగర్ లో నివాసముండే తెలుగు చిన్న రంగడు కుటుంబ సమేతంగా కేదార్నాథ్ వెళ్లగా 21.4.2026 వ తేదీన సదరు చిన్న రంగడు ఇంటికి వేసి ఉన్నటువంటి తాళాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి వారు బీరువాలో దాచుకున్న సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు మరియు కొంత నగదు దొంగలించి కు వెళ్లారు అని చిన్న రంగడు ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 96/2026 గా కేసు నమోదు చేయబడి, సదరు దొంగతనానికి పాల్పడినటువంటి ముద్దాయి ల యొక్క ఆచూకీ గురించి విచారిస్తుండగా సదరు దొంగతనానికి పాల్పడినటువంటి వ్యక్తులు తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందినటువంటి అబ్దుల్ మతిన్ మరియు పాములపాడు మండలం ఎర్రగూడూరు గ్రామం నివాసస్థుడైన దేవరశెట్టి శివకృష్ణగా తెలియ వచ్చింది. సదరు ఇద్దరు ముద్దాయిలను నిన్నటి దినం మునగాలపాడు గ్రామ శివారులో అరెస్టు చేసి వారిద్దరిని రిమాండ్ కు తరలించడం జరిగింది. సదరు అబ్దుల్ మతిన్ పై మహబూబ్నగర్, జడ్చర్ల హైదరాబాద్, సదాశివపేట మొదలగు పోలీస్ స్టేషన్ లలో సుమారు 6 కు పైగా కేసులు కలవు. అదేవిధంగా శివకృష్ణ మీద కూడా జడ్చర్ల, మహబూబ్ నగర్ పోలీస్ స్టేషన్ లలో మూడుకు పైగా కేసులు నమోదు అయ్యాయి. హైదరాబాద్ లో అబ్దుల్ మతీన్ మొదట్లో ఐఐటీ సంగారెడ్డి లో ట్రాన్స్పోర్ట్ సూపవైజర్ గా పనిచేస్తున్న క్రమం లో ఒక అమ్మాయి విషయంగా గొడవపడి గా సదాశివపేట లో ఇతని పై హత్యాయత్నం కేసు మరియు ఒక మైనర్ అమ్మాయి పై అఘాయిత్యం చేసినందుకుంగాను పోక్సో కేసు కూడా నమోదవ్వగా, రిమాండ్ కి వెళ్లి, బెయిల్ పై బయటికి వచ్చి అటు నుండి ఉద్యోగాన్ని కోల్పోయి చెడు అలవాట్లకు లోనయ్యి ఆ సమయం లో పరిచయమైన పాములపాడు మండలం యర్రగూడూరు గ్రామస్థుడైనా దేవరశెట్టి శివకృష్ణ తో కలిసి వారి విలాస జీవితానికి అప్పులు చెయ్యడం, ఆ అప్పులను తీర్చే క్రమంలో దొంగలుగా మారడం జరిగింది. వీరి నుండి దొంగతనం చేసినటువంటి బంగారు ఆభరణాల యొక్క రికవరీని ఇంకా చేయాల్సి ఉంది. సదరు కేసులో ఎస్ ఐ గోపినాథ్, పీసీ సుబ్బారాయుడు మరియు పి సి మురళి లు ప్రత్యేక బృందంగా ఏర్పడి ముద్దాయిలను పట్టుకువడం లో చురుకుగా వ్యవహరించారు.

# ప్రజలందరూ పరస్పర సహకారంతో, సోదరభావంతో పండుగలు జరుపుకోవాలి

**బక్రీదు పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునే విధంగా గట్టి చర్యలు చేపట్టాలి...**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**

**నోడల్ అధికారిగా ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ నియామకం.**

**(ఫోన్ నెం: 9121101003 )**

**ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన ... ఎస్పీ.**

**బక్రీద్ పండుగ బందోబస్తు పై ఆదోని పోలీసు అధికారులతో సమీక్ష.**





కర్నూల్ ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : రేపు జరగనున్న బక్రీదు పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరుతూ జిల్లా ముస్లిం సోదరులకు ఆయన బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగ కాలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించేందుకు శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ ని నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా 9121101003 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆదోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. బందోబస్తు విధుల పై ఆదోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పండుగ సందర్భంగా చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లు, మసీదులు మరియు ప్రార్థనా స్థలాల వద్ద భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా, సామాజిక మాధ్యమాల్లో వదంతుల నియంత్రణ వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలందరూ పరస్పర సహకారంతో, సోదరభావంతో పండుగను జరుపుకోవాలని, ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మవద్దని ఎస్పీ సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు.పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణా నివారణకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పోలీసులు కట్టుదిట్టమైన నిఘా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేసే వారిపై సైబర్ వింగ్ ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, మత సామరస్యానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఇన్‌చార్జ్ డీఎస్పీ భార్గవి గారు, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసూధన్ రావు, ఆదోని పట్టణ సీఐలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# విద్యతోనే మాదిగల అభివృద్ధి సాధ్యం

**ఎమ్మార్పీఎస్ నాయకులు**



నాగర్ కర్నూల్ ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగ సామాజిక వర్గంలో అక్షరాస్యత పెంపు లక్ష్యంగా నేటి నుంచి జులై 5 వరకు 40 రోజుల పాటు గ్రామాలకు వెళ్లండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జిలు ఆదేపు నాగార్జున మాదిగ, మద్దిలేటి మాదిగ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సర్వేలో మాదిగలు అక్షరాస్యతలో వెనుకబడి ఉన్నట్లు వెల్లడైందని తెలిపారు. ఈ నేపథ్యంలో మాదిగ విద్యార్థులు చదువులకు దూరం కాకుండా ప్రతి గ్రామంలో చైతన్య సమావేశాలు నిర్వహించి విద్యపై అవగాహన కల్పించేందుకు గ్రామాలకు వెళ్లండి కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ప్రస్తుతం తెలంగాణలో అమలవుతున్న ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో మాదిగలకు లభిస్తున్న 9 శాతం రిజర్వేషన్ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్థిక ఇబ్బందులు కుటుంబ సమస్యల కారణంగా విద్యార్థులు చదువులు మానేయకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మాదిగల అభివృద్ధికి విద్యే ప్రధాన మార్గమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉన్నత విద్య అవకాశాలు ఉపకార వేతనాలు వసతి గృహ సదుపాయాలను వినియోగించుకొని మాదిగ యువత ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. 30 ఏళ్ల ఉద్యమ ఫలితంగా సాధించిన ఎస్సీ వర్గీకరణను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నత విద్య రంగాల్లో మాదిగ యువత రాణించాలని ఆకాంక్షించారు. అలాగే ఎమ్మార్పీఎస్ ఉద్యమం 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని జులై 7న ఎమ్మార్పీఎస్ జెండా పండుగను మాదిగ జాతి పండుగగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.



# పదవి వచ్చినా వృత్తిని మానని ప్రజాప్రతినిధి

**నిరాడంబర జీవనంతో ఆదర్శంగా నిలిచిన దేదినేనిపల్లి సర్పంచ్**

నాగర్ కర్నూల్ ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం మండలం దేదినేనిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ ఎండి గౌస్ తన నిరాడంబర జీవనశైలితో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో గ్రామంలో చిన్న కిరాణా దుకాణం నిర్వహిస్తూ బజ్జీలు అమ్ముకొని జీవనం సాగించిన ఆయన, ప్రస్తుతం సర్పంచ్ పదవిలో ఉన్నప్పటికీ అదే వృత్తిని కొనసాగిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారుసాధారణ కుటుంబం నుంచి వచ్చిన చోటు గ్రామ ప్రజల మద్దతుతో సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. పదవి వచ్చిన తర్వాత కూడా ఆర్భాటాలకు దూరంగా ఉంటూ స్వయంగా తన దుకాణంలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ప్రజాప్రతినిధి అయిన తర్వాత కూడా కష్టపడి పని చేయడంలో ఎలాంటి చిన్నచూపు లేదని ఆయన తన జీవన విధానంతో నిరూపిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం గ్రామ ప్రజలకు అవసరమైన సరుకులు అందించడంతో పాటు బజ్జీలు తయారు చేసి అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రజా సేవ ఒకవైపు, కష్టపడి జీవించడం మరోవైపు సమానంగా కొనసాగిస్తున్న ఆయనను చూసి గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. పదవులు వచ్చిన తర్వాత జీవనశైలిని మార్చుకునే ఈ రోజుల్లో చోటు మాత్రం సాధారణ మనిషిగా ఉంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. యువత కష్టపడి పని చేయాలనే సందేశాన్ని ఆయన జీవితం ద్వారా ఇస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజాప్రతినిధి అంటే ప్రజలకు దగ్గరగా ఉండాలని, కష్టం చేసి సంపాదించడంలో గౌరవం ఉందని దేదినేనిపల్లి సర్పంచ్ ఎండి గౌస్ నిరూపిస్తున్నారని గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు.

## వర్చువల్ మహానాడు 2026
## కార్యక్రమంలో పాల్గొన్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి






(డోన్ ప్రతినిధి మే 27 యువతరం న్యూస్) : శింగనమల నియోజకవర్గంలో నార్పల్ మండలంలో కేశవపల్లె లో క్లస్టర్ 7 మరియు బి.పప్పూరు లో క్లస్టర్ 8 వర్చువల్ మహానాడు 2026 కార్యక్రమంలో పాల్గొన్న శింగనమల నియోజకవర్గ పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, తెలుగుదేశంపార్టీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజు రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి, హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఆయా క్లస్టర్ పరిధిలోని యూనిట్ బూత్ కె ఎస్ ఎస్ సభ్యులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలతో పేదలను
## నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలి

లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి ఆనంద్ రాజ్ డిమాండ్



పెద్దకడబూరు మే 27 (యువతరం న్యూస్ (ప్రతినిధి) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ అలాగే వంటగ్యాస్ ధరలను పెంచుతూ అటు ప్రజలను ఇటు రైతులను కేంద్ర ప్రభుత్వం నట్టేట ముంచుతున్నాయని పెద్దకడబూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బి ఆనంద్ రాజు బుధవారం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెట్రోలు డీజిల్ గ్యాస్ ఎరువులను తగ్గించాలని కోరుతూ సామాన్య ప్రజలతో పాటు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. పెరిగిన ఎరువులు ఒక్క సంచికి 400 చొప్పున పెరగడం చాలా బాధాకరమైన రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేక ముంచుతున్న ప్రభుత్వాలు పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని అన్నారు. ఎరువులు ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈరోజు కూటమి ప్రభుత్వం ఒక ఎరువు బస్తా కి 400 చొప్పున పెంచడం సరైన పద్ధతి కాదని రైతుల ప్రభుత్వం అని చెప్పి రైతులను నెట్టింట ముస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువా లేక మెయిన్ రోడ్డా.....

కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లపై నిలిచిన వర్షపు నీరు

వర్షాలకు రోడ్లపైకి మురుగునీరు చెత్తాచెదారం

చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు







పెద్దకడబూరు మే 27 (యువతరం న్యూస్ ప్రతినిధి) : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి పలుచోట్ల రోడ్లపై వర్షపు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. అలాగే బస్టాండ్ నుండి ఎస్సీ కాలనీ వరకు చెత్తాచెదారం అంతా రోడ్లపై వచ్చి చేరింది. బయటికి కాలు అడుగు పెట్టాలంటే చెత్తాచెదారం దుర్వాసన బయటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ముందు జాగ్రత్తతో పూడికతీత పనులు చేపట్టి కాలవలను నీటిగా ఉంచాలి. అలా చేయకుండా పంచాయతీ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. ఈ విషయంలో పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన మనకెందుకులే అని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని రోడ్లపై నిలువ ఉన్న వర్షపు నీటిని రోడ్లపై నిలిచిన చెత్తాచెదారాన్ని తొలగించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.ం

## నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

రిజిస్టర్లను పరిశీలిస్తున్న ఏవో మహేశ్వర్ రెడ్డి




పాములపాడు మే 17 యువతరం న్యూస్ :- పాములపాడు మండలంలో విత్తనాల దుకాణాల దారులు నాణ్యమైన విత్తనాలనే రైతులకు విక్రయించాలని ఏవో మహేశ్వర్ రెడ్డి తెలిపారు స్థానిక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఎరువుల విత్తనాల దుకాణంలో తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని విత్తన చట్టాన్ని అనుసరించి వాటిని అవగాహన చేసుకొని వాటిని అనుసరించాలన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు ఎరువులను విత్తనాలను బ్లాక్ మార్కెట్ తరలించిన స్టాక్ లో హెచ్చుతగ్గులు చూపించిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు

## ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో




పాములపాడు మే 17 యువతరం న్యూస్ :- పాములపాడు మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందికి ఎంపీడీవో బుధవారం రివ్యూ మీటింగు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలందరికీ పని కల్పించాలని అదేవిధంగాఅన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు వాళ్లకి ఇచ్చిన టార్గెట్ ప్రకారము లేబర్ అచీవ్మెంట్ చేరుకోవాలన్నారు ఎవరైతే వెనుకబడి ఉన్నారో వారు ఇంప్రూవ్ చేసుకోవాలని సూచించారు అదేవిధంగా శ్రామికులకు యావరేజ్ వేజ్ 300 రూపాయలు పడేవిధంగా మేటిలద్వారా మార్కింగ్ ఇచ్చి పనులు చేయించాలని తెలియజేశారు అదేవిధంగా అన్ని గ్రామాలలో పండ్ల తోటల పెంపకం చేపట్టాలని మండలానికి 140 ఎకరాలు టార్గెట్ ఇచ్చారని అసక్తి ఉన్న రైతులకు తెలియజేసి హార్టికల్చర్ అగ్రికల్చర్ అసిస్టెంట్ల ద్వారా రైతులకు చెప్పాలని తెలియజేశారు అన్ని పారామీటర్స్ లో జిల్లా యావరేజ్ కంటే తక్కువగా ఉండకూడదనికంటే ఎవరు తక్కువగా ఉండకూడదని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏపీఓ జయంతి టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే అదితి



విజయనగరం ప్రతినిది మే27 యువతరం న్యూస్: విజయనగరంలోని బుధవారం ఓ టెంపుల్‌లో క్లస్టర్ నెంబర్లు 5, 6, 8 మహానాడును నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతి రాజు పాల్గొన్నారు.తొలుత ఆమె పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

## విద్యార్థులకు ఎస్ఆర్ షాపింగ్ మాల్ చేయూత




విజయనగరం ప్రతినిది మే27 యువతరం న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు విజయనగరం ఎస్ఆర్ షాపింగ్ మాల్ చేయూతనిచ్చింది. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన స్టూడెంట్స్‌కు 1వ ర్యాంక్ - రూ.5వేలు, 2వ ర్యాంక్ - రూ.3వేలు, 3వ ర్యాంక్ - రూ.2వేలు చొప్పున నగదు అందజేశారు.షాపింగ్ మాల్‌లో విద్యార్థులను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ హెచ్ఎం అప్పారావు పాల్గొన్నారు.

## ఫిర్యాదు వెలువడగానే స్పందన

బానయ్య కోనేరు వీధిలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం ఈవో గంగాధర్‌కు ప్రజల కృతజ్ఞతలు








అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ మే 27 యువతరం న్యూస్: చోడవరం పట్టణంలోని 10వ వార్డు బానయ్య కోనేరు వీధిలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ నిన్న పత్రిక ద్వారా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. వీధిలో మురుగునీరు నిల్వ ఉండటం, చెత్త పేరుకుపోవడం, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై వార్త ప్రచురితమైన వెంటనే చోడవరం మున్సిపల్ అధికారులు స్పందించారు. ముఖ్యంగా చోడవరం ఈవో గంగాధర్ ఆదేశాలతో పారిశుద్ధ్య సిబ్బంది బానయ్య కోనేరు వీధికి చేరుకుని మురుగునీటి తొలగింపు, చెత్త శుభ్రపరిచే పనులను వేగంగా చేపట్టారు. దీంతో అక్కడి ప్రజలకు ఉపశమనం కలిగింది. సమస్యను వెంటనే గుర్తించి స్పందించిన ఈవో గంగాధర్‌కు స్థానిక ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు ఇలాగే వేగంగా స్పందించాలని వారు కోరారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి పారిశుద్ధ్య సమస్యలు మళ్లీ తలెత్తకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని బానయ్య కోనేరు వీధి ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైస్సార్సీపీ నేతలు.!!



తాడేపల్లిగూడెం, మే 27 యువతరం న్యూస్ : వైస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పలువురు పార్టీ నాయకులు తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీలు చితంభేరెడ్డి, భాస్కర్ రెడ్డితో పాటు వైస్సార్సీపీ నేతలు శేషానంద రెడ్డి, పాస్కం రంగస్వామి, గోవర్ధన్ తదితరులు వైఎస్ జగన్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో నేతలు పలు రాజకీయ, స్థానిక అంశాలపై అధినేతతో చర్చించినట్లు సమాచారం.

## పేద ముస్లిం మహిళలకు
## బక్రీద్ తోఫా అందించిన డాక్టర్. శంకర్ శర్మ



కర్నూలు ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : కర్నూలు గాయత్రీ ఎస్టేట్ లోఉన్న శ్రీ గురుదత్త పాలిక్లినిక్ లో ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ నిరుపేద ముస్లిం మహిళలకు బక్రీద్ సందర్భంగా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ పండగలను అందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వంగా భారతదేశం ఉందని ఇక్కడ ఉన్నవారు కలిసి మెలిసి ఉండాలన్నారు. బక్రీద్ సందర్భంగా పేదలకు సహాయం చేయాలన్న ఉద్దేశ్యంతో నిత్యవసర సరుకులు అందించానని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నాయని వృద్ధులు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. మంచి ఆహారం, తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవాలని కోరారు. తమకు నిత్యవసర సరుకులు ఇచ్చినందుకు మహిళలు డాక్టర్. శంకర్ శర్మ కు ధన్యవాదాలు తెలిపారు.

## పుట్టినరోజు సందర్భంగా
## సేవా కార్యక్రమం నిర్వహణ

అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకుడు యాదగిరి సలేశ్వరం



నాగర్ కర్నూల్ ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : లింగాల మండలం అప్పాయిపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, ప్రస్తుత గ్రామ వార్డు సభ్యుడు యాదగిరి సలేశ్వరం బుధవారం తన పుట్టినరోజు సందర్భంగా అచ్చంపేటలోని అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలు, అనాథలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పుట్టినరోజులను ఆర్భాటాలకు దూరంగా సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంటుందని పేర్కొన్నారు. అనాథ ఆశ్రమంలోని పిల్లలు, వృద్ధులకు పండ్లు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు పలువురు యువకులు పాల్గొన్నారు.

## మృతి పట్ల సంతాపం తెలిపిన
## యువ నాయకులు గౌతమ్ కుమార్ రెడ్డి



(డోన్ ప్రతినిధి మే 27 యువతరం న్యూస్) : ప్యాపిలి మండలం, వెంగళాంపల్లె గ్రామానికి చెందిన మద్దయ్య, మరణించడంతో తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి,వారి భౌతిక కాయాన్నికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## డోన్ పట్టణం టిడిపి కార్యాలయంలో 44వ మహానాడు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన డోన్ఎమ్మెల్యే కోట్ల






(డోన్ ప్రతినిధి మే 27 యువతరం న్యూస్) : ఇంధన పొదుపు బాధ్యతగా మహానాడు 2026 మహా పండుగ కార్యక్రమాలను ఆధునిక సాంకేతికతతో డిజిటల్ మరియు భౌతిక రూపాల కలయికలో క్లస్టర్ స్థాయిలో హైబ్రిడ్ విధానంలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తోంది.ఈ నేపథ్యంలో డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం క్లస్టర్ 07లో ఏర్పాటు చేసిన ప్రత్యేక డిజిటల్ స్క్రీన్ ప్రసార కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ...... తెలుగుదేశం పార్టీ ఎప్పటికప్పుడు సాంకేతికతను ప్రజలకు చేరువ చేస్తూ, సమాజ ప్రయోజనాల కోసం వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ఇంధన పొదుపు,సమయ నిర్వహణ,పార్టీ కార్యకర్తల సమన్వయం లక్ష్యంగా మహానాడు కార్యక్రమాలను హైబ్రిడ్ విధానంలో నిర్వహించడం అభినందనీయమన్నారు.మహానాడు వేదికగా పార్టీ భవిష్యత్ కార్యాచరణ,రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమంపై కీలక చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్చువల్‌గా ప్రారంభమైన వేడుకలు..

### పోటెత్తిన మహిళా లోకం, కార్యకర్తల్లో నూతనోత్తేజం





పామిడి, మే 27 యువతరం న్యూస్: మండల కేంద్రమైన పామిడిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు 'మహానాడు'ను ఒక పండుగలా ప్రారంభించాయి. బుధవారం పసుపు పండుగ వాతావరణం స్పష్టంగా కనిపించింది. పట్టణ క్లస్టర్ పరిధిలోని టీడీపీ కార్యాలయంలోనూ, రూరల్ క్లస్టర్ పరిధిలోని ఎద్దులపల్లి రోడ్డులో గల ఒక ఫంక్షన్ హాల్ లోనూ వర్చువల్ పద్ధతిలో ఈ మహానాడు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.పోటెత్తిన పసుపు సైన్యం.. కార్యక్రమం ప్రారంభ సూచికంగా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలిసి టీడీపీ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకలకు కార్యకర్తలతో పాటు మహిళా శ్రేణులు కూడా భారీ సంఖ్యలో తరలిరావడం విశేషం. మహానాడులో నేతల ప్రసంగాలు కార్యకర్తల్లో సరికొత్త జోష్‌ను, నూతనోత్తేజాన్ని నింపాయి. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి శ్రమించాలనే పట్టుదలను ఈ వేడుక ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## దత్త క్షేత్రంలో భక్తి పారవశ్యం..

### వైభవంగా గణపతి సచ్చిదానంద స్వామీజీ జన్మదిన వేడుకలు



పామిడి, మే 27 (యువతరం న్యూస్): స్థానిక శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్ర ఆశ్రమంలో అవధూత, మైసూరు దత్తపీఠం పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ 84వ అవతార జన్మదిన మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగింది. స్వామీజీ జన్మదినాన్ని పురస్కరించుకుని క్షేత్రంలో దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పాదుకా పూజలు నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆశ్రమ ప్రాంగణమంతా దత్తనామ స్మరణలతో మారు మ్రోగుతూ మంగళ వాయిద్యాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. స్వామీజీ కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకుంటూ భక్తులు పెద్ద ఎత్తున ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం కు విలువ ఇవ్వండి







హైదరాబాద్ ప్రతినిధి మే 27 యువతరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు స్వీకరించిన సి.వి ఆనంద్ ని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం పుష్పగుచ్ఛం,శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సమాచార హక్కు చట్టం సమర్ధవంతంగా అమలు చేయాలని కమిటీ ప్రతినిధులు డిజిపి ని కోరారు. పోలీస్ శాఖలో ప్రజలకు సమాచార హక్కు చట్టం ద్వారా పారదర్శకత, బాధ్యతాయుత సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, సమాచార హక్కు దరఖాస్తుల పరిష్కారంలో ఉన్న ఇబ్బందులు, పోలీస్ స్టేషన్లలో సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంపు వంటి అంశాలపై కూడా చర్చించారు. డిజిపి సి.వి ఆనంద్ కమిటీ సభ్యుల సూచనలను సానుకూలంగా స్వీకరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,జాతీయ కార్యదర్శి తోట శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాష్ పటేల్,రాష్ట్ర కార్యదర్శి అజయ్ కుమార్,రాష్ట్ర సహాయ కార్యదర్శి అరవింద స్వామి,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బోగం విష్ణు,రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గుడ్డేటి ప్రవీణ్,మేడ్చల్ జిల్లా కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

### సిఐ కే.పుల్లయ్య...



బుక్కరాయసముద్రం మే 27 యువతరం న్యూస్ :- బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బుక్కరాయసముద్రం సిఐ కే.పుల్లయ్య తెలియజేశారు. అనంతపురం జిల్లా ఏస్పీ శ్రీ పి.జగదీష్ ,అనంతపురం రూరల్ డీఏస్పీ శ్రీనివాసులు, ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ (ఈద్-ఉల్-అజ్హా) పర్వదినం పురస్కరించుకొని శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని తెలియజేశారు. సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే విధంగా బక్రీద్ పండుగను అందరూ భక్తి,శ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలందరూ పోలీసు వారికి పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసుల ముఖ్య సూచనలు,సమాజంలో శాంతి,భద్రతలకు విఘాతం కలిగించేలా ఎలాంటి వదంతులను నమ్మవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను, వివాదాస్పద పోస్టులను షేర్ చేయకూడదు. ఏదైనా సమస్యాత్మకమైన విషయం మీ దృష్టికి వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలందరూ పరస్పర సహకారంతో పండుగను జరుపుకుంటూ పబ్లిక్ ప్రశాంతతను కాపాడాలని తెలియజేశారు.

## కార్యకర్తకు అండగా ఉండే పార్టీ నే తెలుగుదేశం

# పార్టీ అంటూడిజిటల్ మహానాడు సందేశాలు











అమడగూరు , మే 27,( యువతరం న్యూస్) : మండల కేంద్రంలోని స్థానిక చౌడేశ్వరి దేవి కల్యాణ మండపం నందు బుధవారం డిజిటల్ మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని టిడిపి కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మహానాడు కార్యకర్తలకి స్క్రీన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి లోకేష్ డిజిటల్ మహానాడు కార్యక్రమంలో పలు సందేశాలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ రెండేళ్ల కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలు వివిధ అభివృద్ధి పనులపై కార్యకర్తలకు తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకి అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు అభివృద్ధిపై స్క్రీన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత శ్యాంబాబు నాయుడు, రాష్ట్ర డైరెక్టర్, కాలే నాయక్, జిల్లా అధికార ప్రతినిధి ఒలిపి, సోమశేఖర్, క్లస్టర్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, రామాంజుల నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ ఏ రామాంజులు, సర్వేయర్,సురేంద్ర, ఓ బాలకృష్ణ, మా భాష, నంజప్ప, డి కృష్ణారెడ్డి,ఒలిపి కిష్టప్ప, డి నరసింహమూర్తి, డి అశోక్, కుమార్ రెడ్డి, డి రమణప్ప, రామచంద్ర, ఈశ్వరప్ప,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు సైనికులతో కలసి వర్చువల్ మహానాడులో పాల్గొన్న మండల నాయకులు







పాములపాడు మే 27 యువతరం న్యూస్ :- తెలుగుదేశం పార్టీ పసుపు సైనికుల ప్రధాన పండుగ పసుపు పండుగ మహానాడు కార్యక్రమాన్ని ఈ ఏడాది ఇందన పొదుపులో భాగంగా వర్చువల్ విధానంలో అది కూడా మండలంలోని, పాములపాడు క్లస్టర్ లో ఇన్చార్జి బండ్లమూరి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, సొసైటీ చైర్మన్ సి.గోవిందు, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం మోహన్ గౌడ్, టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల నాగరాజు, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, మద్దూరు తిమ్మారెడ్డి, సొసైటీ చైర్మన్ వాడాల జనార్దన్ రెడ్డి, ఎర్రగూడూరు క్లస్టర్ లో ఇన్చార్జి చెల్లె హరినాథ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం భాష, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాచపూడి సురేష్, జూటూరు హఫీజ్, తదితర నాయకుల ఆధ్వర్యంలో వర్చువల్ మహానాడులో నాయకులతో కలసి పాల్గొని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి వర్చువల్ గా జరుగుతున్న మహానాడులో జాతీయ నాయకుల ప్రసంగాలను వినడం జరిగింది. వక్తలు నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డిసి) ఆల్ఫ్రెడ్, మాజీ ఎంపిటిసి శివకుమార్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, నాయకులు వేమారెడ్డి, చిన్నస్వామి ఆచారి, సుబ్బారావు, గోకారి, రామచంద్రుడు, మొగిలి శ్రీను, తాటిపాటి నాయుడు, హుస్సేన్, వేంపెంట సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, లింగాల మాజీ సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, తుమ్మలూరు వెంకటేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, ఆదిరెడ్డి, భావన రాము, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# మహానాడుతో మిన్నంటిన టీడీపీ శ్రేణుల ఉత్సాహం



### చోడవరం క్లస్టర్లలో సంబరాల సందడి హైబ్రిడ్ విధానంలో ఘనంగా మహానాడు వీక్షణ





అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ మే 27 యువతరం న్యూస్: చోడవరం తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు చోడవరం నియోజకవర్గంలో పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేసి కార్యకర్తలకు ప్రత్యేక వీక్షణ సదుపాయాలు కల్పించారు. హైబ్రిడ్ విధానంలో తొలిసారిగా నిర్వహించిన ఈ మహానాడు వేడుకలకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. చోడవరం మండల పరిధిలోని వెలమవీధి సీతారామ కళ్యాణ మండపం, గాంధీ గ్రామం, వెంకన్నపాలెం గ్రామాలలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేలా సౌకర్యాలు కల్పించారు. ప్రతి క్లస్టర్‌లో 300 నుంచి 400 మంది వరకు కార్యకర్తలు పాల్గొని పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రసంగాలను ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమానికి ముందు పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించగా, అనంతరం మాజీ ముఖ్యమంత్రి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యకర్తల కోసం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతులు ఏర్పాటు చేయడంతో పాటు రెండు రోజులపాటు వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు మాట్లాడుతూ, కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా భావించి గౌరవించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మహానాడు తీర్మానాలు రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ గూనూరు పెదబాబు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, మండల పార్టీ అధ్యక్షులు కనిశెట్టి మత్సరాజు, టౌన్ పార్టీ అధ్యక్షులు యర్రంశెట్టి చిన్న, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, డైరెక్టర్లు పప్పు శ్రీను, ఎంపీటీసీ రూపాదేవి, మాజీ వార్డు మెంబర్లు నేమాల ధనలక్ష్మి హరి, టీ శ్రీనివాస్, రొంగలి దివ్య, పట్నాల సంతోష్, యూత్ నాయకులు నౌడు సుధాకర్, సకురు కోటేశ్వరరావు, అధ్యక్షులు ఈర్లే శ్రీనివాస్, మాదిరెడ్డి జోగినాయుడు, ముడుసు గోవింద, కండిపల్లి అప్పలరాజు, శివాలయం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ పుల్లేటి శంకర్, గూనూరు కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ప్రగతికే చంద్రబాబు గారి విజన్-2047





ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ....



బుక్కరాయసముద్రం మే 27 యువతరం న్యూస్ :- మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా సమాజానికి శక్తిగా, అభివృద్ధికి పునాది శక్తిగా గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు నేడు జరిగిన మహానాడు కార్యక్రమంలో బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. మహానాడు వేదికగా మహిళా సాధికారతపై మాట్లాడిన ఆమె, మహిళల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. మహానేత ఎన్టీఆర్ ఆడబిడ్డల అభ్యున్నతికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్థాపనతో పాటు ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించి వారి గౌరవాన్ని పెంచారని గుర్తుచేశారు. అదే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పెంచి రాజకీయంగా మహిళలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని తెలిపారు. గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత కోసం డ్వాక్రా, సిఐఎఫ్ , స్త్రీనిధి, ఉన్నతి వంటి పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఈ పథకాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధిస్తూ కుటుంబ ఆర్థిక వ్యవస్థకు బలంగా నిలుస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రూపొందించిన విజన్-2047లో మహిళల ప్రగతికి ప్రత్యేక స్థానం కల్పించారని, వన్ ఫ్యామిలీ -- వన్ ఎంటర్ప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా వారి విద్యాభ్యాసానికి ఆర్థిక సాయం అందిస్తూ మహిళలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నామని ఆమె తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేసిన ప్రతిపాదనలను బండారు శ్రావణి శ్రీ స్వాగతించారు. మహిళా బిల్లుతో సంబంధం లేకుండా రానున్న ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్న టీడీపీ సంకల్పం మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. మహిళలకు అవకాశాలు ఇవ్వడం మాత్రమే కాకుండా నాయకత్వ స్థాయికి తీసుకెళ్లడమే టీడీపీ లక్ష్యమని ఆమె తెలిపారు. మహిళల సంక్షేమం, విద్య, ఆర్థిక స్వావలంబన, రాజకీయ సాధికారతకు టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పష్టం చేశారు.

# చెరుకూరు- ధర్మవరం రహదారి విస్తరించాలి బి ఆర్ ఎస్ మహాధర్నా





ములుగు ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : వాజేడు మండలంలోని చెరుకూరు నుండి ధర్మవరం వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే విస్తరించి ప్రజలకు సురక్షిత రవాణా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చెరుకూరు ఎన్ హెచ్ 163 రహదారిపై వాజేడు మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి వాజేడు మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెనుమల రామకృష్ణారెడ్డి నాయకత్వం వహించారు, ఈ ధర్నాలో మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, రైతు నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు, చెరుకూరు నుండి ధర్మవరం వరకు ఉన్న రహదారి చాలా సన్నగా ఉండటంతో ప్రతిరోజూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చెరుకూరు -- ధర్మవరం మార్గం అనేక గ్రామాలకు ప్రధాన రవాణా మార్గమని, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, అత్యవసర సేవల కోసం ప్రయాణించే ప్రజలు ఈ రహదారిపైనే ఆధారపడుతున్నారని తెలిపారు,అయితే రహదారి దెబ్బతిన్న పరిస్థితిలో ఉండటంతో పాటు విస్తరణ లేకపోవడం వల్ల వాహనాలు ఎదురెదురుగా వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు, ప్రజల సమస్యలను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రభుత్వం స్పందించకపోవడంతో నిరసన కార్యక్రమం చేపట్టాల్సి వచ్చిందని బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు, "రోడ్డు విస్తరణ వెంటనే చేపట్టాలి", "ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు", "ప్రభుత్వం మేల్కొనాలి", "ప్రజలకు రక్షణ కల్పించాలి" అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, ధర్నా కారణంగా చెరుకూరు ఎన్ హెచ్ 163 రహదారి ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి,కొంతసేపు ట్రాఫిక్ పూర్తిగా స్తంభించడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు, అనంతరం రహదారిపై కూర్చొని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నాయకులు కార్యకర్తలను పోలీసులు అడ్డుకొని ధర్నాను భగ్నం చేశారు,ఈ సందర్భంగా కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది, బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ,, ప్రభుత్వం తక్షణమే స్పందించి చెరుకూరు నుండి ధర్మవరం వరకు రహదారి విస్తరణ పనులకు నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు,ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన ఈ రహదారిపై

# కట్టుదిట్టమైన భద్రత అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాం

### ఆదోని శివారులో చెక్ పోస్టులను తనిఖీ చేసిన ...

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.




కర్నూల్ ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : రేపు జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ఈ సంధర్భంగా బుధవారం ఆదోని పట్టణ శివారులో ఉన్న ఆల్నరీరు రోడ్డు ఉన్న చెక్ పోస్టును, శిరుగుప్ప జంక్షన్ ప్రధాన చెక్ పోస్టులను కర్నూలు ఎస్పీ పరిశీలించారు. ఆదోని పట్టణంలో బందోబస్తు విధుల ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా ఎస్పీ మీడియా తో మాట్లాడారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక స్పెషల్ పార్టీ పోలీసులు, ఏఆర్ సిబ్బంది, ఏపీఎస్పీ బెటాలియన్ బలగాలతో అదనపు పెట్రోలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదోని, కర్నూలు, ఎమ్మిగనూరు, గూడూరు, పత్తికొండ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు.గోవుల అక్రమ రవాణా నివారణకు తదితర ప్రాంతాల్లో ప్రధాన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కర్నూలు పట్టణ శివారులో 8 చెక్ పోస్టులు, ఆదోని పట్టణ శివారులో 4 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పోలీసులు నిరంతర తనిఖీలు చేపడుతున్నారన్నారు. గోవుల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ పరస్పర సహకారంతో, సోదరభావంతో బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఇన్‌చార్జ్ డీఎస్పీ భార్గవి, స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్ రావు, ఆదోని పట్టణ సీఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# జనగణన, ఎస్ఐఆర్ ప్రక్రియలను వేగవంతం చేయాలి



### లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం సహించం

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




నంద్యాల ప్రతినిధి మే 27 యువతరం న్యూస్: ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలైన జనగణన మరియు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జనగణన పురోగతి 89.95 శాతానికి చేరుకున్నప్పటికీ, ఫీల్డ్ స్థాయిలో అధికారులు ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 2011 జనాభాతో పోల్చితే తక్కువ నమోదు ఉన్న గ్రామాలు, లాక్డ్ హౌసులు, ఖాళీ ఇళ్లు, సంస్థల వివరాల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గురువారం సెలవు దినమైనప్పటికీ పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను పూర్తి చేసి హెచ్ఎల్‌పీ క్లోజర్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్‌లో జిల్లాకు ప్రస్తుతం 68 శాతం పురోగతి నమోదైందని, గురువారం సాయంత్రంలోగా 71 శాతం దాటేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బీఎల్ఓ యాప్‌పై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఫీల్డ్‌లో ప్రత్యక్షంగా పర్యటిస్తూ సిబ్బందికి మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యుల వివరాల మ్యాపింగ్‌లో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జనగణనలో 92 శాతం, ఎస్ఐఆర్ మ్యాపింగ్‌లో 71 శాతం పురోగతి సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం అధికారులు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పగల స్థాయిలో అంశాలపై పూర్తి అవగాహన మరియు పట్టు సాధించాలని సూచించారు.

# తెలుగు దేశంలో కష్టపడే వారికి గుర్తింపు










వెల్దుర్తి మే 27 యువతరం న్యూస్: తెలుగుదేశం పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తి లోని కొత్త బస్టాండ్ సమీపంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 9వ క్లస్టర్ లో వర్చువల్ విధానంలో పత్తికొండ నియోజకవర్గం ప్రత్యేక ఇన్చార్జి పోలన్న ఆధ్వర్యంలో మహానాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సమస్యలను మహానాడులో తీర్మానం చేసుకొని ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించుకుందాం అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి తెలుగుదేశం పార్టీకి మంచి పేరు తీసుకుని రావాలన్నారు. మండలంలో తెదేపా విజయకేతనం ఎగురవేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, మండల తెదేపా అధ్యక్షులు బలరాం గౌడ్, తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్, కోపరేటివ్ సొసైటీ చైర్మన్ రమాకాంత్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఐజయ్య, వీరభద్రుడు, బజారు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు





ములుగు ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ :ములుగు జిల్లా వాజేడు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు, ఎంపీడీవో ఆఫీసు నందు షాపింగ్ కాంప్లెక్స్ ను రిబ్బర్ కట్ చేసి ప్రారంభించారు, తదనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు, అనంతరం అనారోగ్యంతో చికిత్స పొందిన రెండు కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేయగా వచ్చిన చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు చేతుల మీదుగా అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల్ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డిజిటల్ మహానాడు ప్రారంభం

### ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించిన టీడీపీ శ్రేణులు



పెద్దకడబూరు మే 27 (యువతరం న్యూస్ (ప్రతినిధి) : పెద్దకడబూరు మండలంలోని హెచ్ మురవణి, పెద్దకడబూరు గ్రామాలలో బుధవారం డిజిటల్ మహానాడు కార్యక్రమం ఎంతో ఘనంగా అట్టహాసంగా ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. క్లస్టర్ ఇన్ చార్జీలు నరవ రమాకాంతరెడ్డి, మురళీ, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం, వేదికపై స్క్రీన్ ద్వారా టీడీపీ నేతల మహానాడు ప్రసంగాన్ని టీడీపీ శ్రేణులు వర్చువల్ గా వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి బొగ్గుల కోడిగుడ్ల ఏసేపు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నల్లమల విజయ్ కుమార్ సొసైటీ చైర్మన్ ఆంజనేయ డిడికాటి మల్లికార్జున తలారి అంజి మండల అధ్యక్షుడు మల్లికార్జున బసుల దొడ్డి ఈరన్న గోనుమాను నరసన్న తిక్కన్న రామన్న ఆదాము ఇమ్మానుయేలు మహిళా మణులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పోలీసుల హార్ట్ ఫుల్‌నెస్ మెడిటేషన్ శిక్షణ కార్యక్రమం




కర్నూలు ప్రతినిధి మే 27 యువతరం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో, రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పర్యవేక్షణలో పోలీసు అధికారులు, సిబ్బందికి హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల మెడిటేషన్ శిక్షణ కార్యక్రమం ఈరోజుతో ముగిసింది. జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది యోగా, ప్రాణాయామం, ధ్యాన సాధన చేశారు. హార్ట్‌ఫుల్‌నెస్ ట్రైనర్లు శ్వాసక్రియలు, ఏకాగ్రత పెంపొందించే సాధనలు, మానసిక ఒత్తిడి తగ్గించే ధ్యాన విధానాలపై శిక్షణ అందించారు. ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత పెరిగి విధి నిర్వహణలో మరింత సమర్థత సాధించవచ్చని పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, హోంగార్డ్ డీఎస్పీ ప్రసాద్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీసు సిబ్బంది, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు నియోజకవర్గంలో ఘనంగా జరుగుతున్న డిజిటల్ టిడిపి మహానాడు



కోడుమూరు మే 27 యువతరం న్యూస్ : కోడుమూరు నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి పార్టీ డిజిటల్ మహానాడు 2026 కార్యక్రమం బుధవారం నాడు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మరియు కే డి సి సి చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు నియోజకవర్గ అడ్వైజర్ వెంకట్ గారు నియోజకవర్గం లో నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మరియు కే డి సి సి చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ టిడిపి పార్టీకి కార్యకర్తలే వెన్నెముకని ,టిడిపి కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి టిడిపి పార్టీ ఆవశ్యకతను రాష్ట్ర ప్రజలకు తెలపాలని ,అంతేగాక పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత పటిష్ట పరచాలని కార్యకర్తలకు ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు ,కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా కోడుమూరు పట్టణంలో టిడిపి కార్యాలయంలో డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి , పట్టణ అధ్యక్షుడు గంగాధర్ నాయుడు , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎల్లప్ప నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు గోపాల్ నాయుడు, రవీంద్ర గౌడ్ చేనేత నాయకులు భాస్కరు , మునిస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ ముంబై, కళాశాలల విద్య ఒప్పందం పొడిగింపు




రాష్ట్ర కళాశాలల విద్య, ఐఐటీ ముంబై స్పోకెన్ ట్యుటోరియల్ ప్రాజెక్టు మధ్య ఉన్న అవగాహన ఒప్పందాన్ని మరో ఏడాది పొడిగించారు. గత మూడేండ్ల నుంచి కొనసాగిన ఒప్పందం ఈ ఏడాదితో ముగిసింది. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర సచివాలయంలోని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ ఆకాంక్ష సాయిని, ఐఐటీ ముంబై ట్యుటోరియల్ ప్రాజెక్టు నేషనల్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఈ ఒప్పందం కుదిరింది. గత మూడేండ్ల నుంచి కొనసాగిన ఒప్పందం ప్రకారం డిగ్రీ కాలేజీలలో విద్యార్థులకు ఐటీ నైపుణ్యాలు, కంప్యూటర్ సంబంధిత సాంకేతిక అం శాలలో యానిమేషన్‌లో శిక్షణ ఇప్పించారు. 50 ప్రభుత్వ కళాశాలలో 50 వేల మందికిపైగా విద్యార్థులను శిక్షణ పూర్తిచేసుకోగా, వీరికి సర్టిఫికెట్లు కూడా ప్రదానం చేశారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమం లో ఐఐటీ ముంబై స్పోకెన్ ట్యుటోరియల్ ప్రాజెక్టు నేషనల్ కోఆర్డినేటర్ జీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ఓ సబ్ స్క్రైబర్లకు భారీ రిలీఫ్.. ఇక క్లయిమ్ ఫైలింగ్ ఈజీ..!




ఈపీఎఫ్ఓలో సబ్‌స్క్రైబర్లకు భారీ రిలీఫ్ లభించనున్నది. ఈపీఎఫ్ఓ సబ్‌స్క్రైబర్లు అనారోగ్యం, పిల్లల ఉన్నత విద్య అవసరాలు, ఇతర ఎమర్జెన్సీ అవసరాల కోసం తమ ఈపీఎఫ్ ఖాతాల నుంచి నగదు విత్ డ్రా కోసం క్లయిమ్‌లు దాఖలు చేస్తుంటారు. అలా క్లయిమ్ దరఖాస్తు చేస్తున్నప్పుడు చెక్ లీఫ్, అటెస్టెడ్ బ్యాంక్ పాస్ బుక్ ఫోటోలు అప్ లోడ్ చేయాల్సి వచ్చేది. ఇక నుంచి అలా బ్యాంక్ చెక్ లీఫ్, అటెస్టెడ్ బ్యాంక్ పాస్ బుక్ ఫోటోలు అప్ లోడ్ నిబంధనను సడలించినట్లు ఈపీఎఫ్ఓ తెలిపింది. అలా ఆన్‌లైన్‌లో తమ ఖాతాదారులు దాఖలు చేసే క్లయిమ్స్ పరిష్కారం వేగవంతం చేయడానికి ఈ సడలింపు ఉపకరిస్తుంది. తన సబ్ స్క్రైబర్ల సొంత ఖాతా గల బ్యాంక్, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్పీసీఐ) ద్వారా వారి కేవైసీ వివరాలను ఈపీఎఫ్ఓ నేరుగా చెక్ చేస్తుంది. డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ (డీఎస్‌సీ) వినియోగం ద్వారా ఈపీఎఫ్ఓ సబ్ స్క్రైబర్ల బ్యాంకు ఖాతాలను వారు పని చేస్తున్న సంస్థలు ధృవీకరిస్తాయి. అలాగే సబ్ స్క్రైబర్లు సమర్పించే ఈధార్ నంబర్‌ను భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) ధృవీకరిస్తుంది.

# ఇప్పటివరకు చూడని బర్డ్ ఫ్లూతో వ్యక్తి మృతి

## డబ్ల్యూహెచ్ఓ




అనే బర్డ్ ఫ్లూ వల్ల మెక్సికోలో ఒక వ్యక్తి మరణించాడని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) తెలిపింది. ఇప్పటి వరకు మానవునిలో ఈ లక్షణాలు చూడలేదని పేర్కొంది. మెక్సికోలోని పౌల్ట్రీలో ఉన్నట్లు గుర్తించామని, అయితే అది మనిషికి ఎలా సోకిందో స్పష్టంగా తెలియదని పేర్కొంది. బర్డ్ ఫ్లూలో అనేక రకాలు ఉన్నాయి. యుఎస్ లోని పాడి ఆవు మందలకు సోకిన ముగ్గురు వ్యవసాయ కార్మికులకు సోకడంతో వారిలో స్వల్ప లక్షణాలు గుర్తించాము. అనేది అలాంటిది కాదని పేర్కొంది. మెక్సికో నగరంలో ఆసుపత్రిలో చేరిన 59 ఏళ్ల వ్యక్తి జ్వరం, శ్వాస ఆడకపోవడం, విరేచనాలు, వికారం వంటి వాటితో బాధపడుతూ ఏప్రిల్ 24న మరణించాడని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. మెక్సికో ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మరణంపై స్పందిస్తూ వ్యక్తి నుండి వ్యక్తికి బర్డ్ ఫ్లూ వ్యాపించినట్లు ఎటువంటి ఆధారాలు లేవని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. మెక్సికోలోని మరణించిన వ్యక్తితో పరిచయం ఉన్న వ్యక్తులను పరీక్షించినప్పటికీ ఇప్పటివరకు మానవ కేసులు కనుగొనబడలేదని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది.

# అంతరిక్షంలో వెయ్యి రోజులు.. రష్యా వ్యోమగామి ఒలెగ్ రికార్డు



అంతరిక్షంలో వెయ్యి రోజుల పాటు గడిపి ఓ రష్యా వ్యోమగామి రికార్డు సృష్టించారు. ఒలెగ్ కొనొనెన్కో(59) 2008 నుంచి ఐదుసార్లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణించారు. మంగళవారం నాటికి ఆయన వెయ్యి రోజుల పాటు అంతరిక్షంలోనే నివసించారు. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ రోజులు అంతరిక్షంలో ఉన్న వ్యోమగామిగా ఒలెగ్ రికార్డు సృష్టించారని రష్యా అంతరిక్ష సంస్థ రోస్కాస్మోస్ బుధవారం ప్రకటించింది. 2024 సెప్టెంబర్ 23 వరకు ఆయన అంతరిక్షంలోనే ఉండనున్నారు. అప్పటికి 1,110 రోజులు అంతరిక్షంలో ఉన్నట్టు అవుతుంది. కాగా, ఒలెగ్ తర్వాత 878 రోజుల 11 గంటల 29 నిమిషాల 48 సెకన్ల పాటు అంతరిక్షంలో ఉన్న రికార్డును రష్యాకే చెందిన గెన్నడీ పడల్కా 2015లో సృష్టించారు.


# కొరియన్ ద్వీపకల్పంపై బి-1బి బాంబర్ చక్కర్లు

## ఏడేళ్ల తర్వాత రంగంలోకి దించిన అమెరికా



సియోల్: ఆయుధ పరీక్షలతో దూకుడు ప్రదర్శిస్తున్న ఉత్తర కొరియాకు హెచ్చరికగా అమెరికా తన బి-1బి బాంబర్‌ను రంగంలోకి దించింది. బుధవారం కొరియన్ ద్వీపకల్పంపై ఇది గగనవిహారం చేసింది. దక్షిణ కొరియాతో కలిసి బాంబింగ్ విన్యాసాలను నిర్వహించింది. ఏడేళ్లలో ఈ బాంబర్ ఈ ప్రాంతంలో గగనవిహారం చేయడం ఇదే మొదటిసారి. ఈ విన్యాసాల్లో అమెరికా, దక్షిణ కొరియాలకు చెందిన అనేక యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. వీటిలో బి-1బి బాంబర్.. జాయింట్ డైరెక్ట్ అటాక్ మ్యునిషన్ (జ్యేడామ్) అనే బాంబులను జారవిడిచింది. చివరిసారిగా ఈ బాంబరు 2017లో కొరియా ద్వీపకల్పంపై గగనవిహారం చేసింది. జేడ్యామ్ అనేది ఒక మార్గనిర్దేశక వ్యవస్థ. ఇది సంప్రదాయ అన్‌గైడెడ్ బాంబులను మరింత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించగల జీపీఎస్ గైడెడ్ ఆయుధాలుగా మారుస్తుంది. అమెరికాకు చెందిన యుద్ధ విమానాలు, బాంబర్లు, డ్రోన్లు ఈ జేడ్యామ్‌లను ప్రయోగించగలవు. రష్యా దాడులను ఎదుర్కోవడానికి వీటిని ఉక్రెయిన్‌కు సరఫరా చేస్తోంది.

# ఎట్టకేలకు నింగిలోకి బోయింగ్ వ్యోమనౌక




మూడోసారి రోదసిలోకి పయనమైన సునీతా విలియమ్స్సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌కేప్ కెనావెరాల్: ఏళ్ల తరబడి జాప్యం తర్వాత బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ వ్యోమనౌక బుధవారం నింగిలోకి పయనమైంది. ఇందులో భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్‌లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు బయల్దేరారు. వీరు గురువారం ఈ కేంద్రాన్ని చేరుకుంటారు. అక్కడే వారం బస చేస్తారు. తిరిగి స్టార్‌లైనర్‌లో భూమికి తిరిగొస్తారు. ఈ వ్యోమనౌకకు ఇది తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర. దీన్ని గత నెల మొదటి వారంలో రోదసిలోకి ప్రయోగించేందుకు తొలిసారిగా సన్నాహాలు జరిగాయి. అయితే రాకెట్‌లో సమస్యలు రావడంతో చివరి నిమిషంలో ప్రయోగాన్ని నిలిపివేయాల్సి వచ్చింది. గతవారం మరోసారి స్టార్‌లైనర్ ప్రయోగానికి ప్రయత్నించగా..సాంకేతిక ఇబ్బందులతో ఆపేయాల్సి వచ్చింది. మూడో ప్రయత్నంలో బుధవారం ఈ వ్యోమనౌక నింగిలోకి బయల్దేరింది. ఈ యాత్ర విజయవంతమైతే.. ఐఎస్ఎస్‌కు వ్యోమగాములను పంపడానికి మరో వ్యోమనౌక అమెరికాకు అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం స్పేస్ఎక్స్ సంస్థ సేవలే ఆధారమవుతున్నాయి. సునీతా విలియమ్స్‌కు ఇది మూడో అంతరిక్ష యాత్ర.

# ఇంటి రుణం చెల్లింపు పూర్తయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలివే..!




ప్రతి ఒక్కరూ సొంతింటి కల సాకారం చేసుకోవాలని భావిస్తారు. గతంతో పోలిస్తే సొంతింటి కల నిజం చేయడానికి బ్యాంకులు సహకరిస్తున్నాయి. సంబంధిత వ్యక్తి, కుటుంబ సభ్యుల ఆదాయం, సిబిల్ స్కోర్ ఆధారంగా ఇండ్ల రుణాలు మంజూరు చేస్తున్నాయి. అలా మంజూరైన ఇండ్ల రుణాలు త్వరితగతిన చెల్లించడానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. 10 నుంచి 20 ఏండ్ల పాటు ఇంటి రుణం చెల్లింపు పూర్తయిన తర్వాత ప్రతి ఒక్కరూ ఆనందడోలికల్లో మునిగి తేలుతారు. ఈ ఆనందంలో కొన్ని తప్పులు, పొరపాట్లు చేస్తుంటారు. రుణం ఇచ్చిన బ్యాంకుల నుంచి కీలక డాక్యుమెంట్లు తీసుకోవడం మరిచిపోతుంటారు. దీనివల్ల భవిష్యత్‌లో సమస్యలు ఎదురు కావచ్చు. కనుక రుణ గ్రహీతలు తమ రుణం పూర్తిగా చెల్లించినట్లైతే.. సదరు బ్యాంకు నుంచి తీసుకోవాల్సిన ముఖ్యమైన పత్రాల గురించి తెలుసుకుందామా..!ఇంటి రుణం మంజూరు చేస్తున్నప్పుడు సంబంధిత ఆస్తి పత్రాలను బ్యాంకు తీసుకుంటుంది. అంటే సంబంధిత రుణ గ్రహీత ఇల్లు తాకట్టులో ఉన్నదని అర్థం. అలా తీసుకున్న రుణం పూర్తిగా చెల్లించే వరకూ సదరు ఆస్తి పత్రాలు బ్యాంకు వద్దే ఉంటాయి. కనుక లోన్ పూర్తిగా చెల్లించగానే, బ్యాంకు సదరు రుణ గ్రహీతకు అసలు పత్రాలు ఇచ్చేస్తుంది. కనుక లోన్ చెల్లింపులు పూర్తయిన తర్వాత ఇంటి అసలు పత్రాలు తీసుకోవడం మరిచిపోవద్దని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. ఇంటి రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత అసలు ఇంటి పత్రాలతోపాటు సంబంధిత బ్యాంకు నుంచి 'నో డ్యూ సర్టిఫికెట్' తీసుకోవాల్సి ఉంటుంది. అలా 'నో డ్యూ సర్టిఫికెట్' ఇవ్వడం వల్ల సదరు వ్యక్తికి ఆ ఇంటిపై యాజమాన్య హక్కులు కల్పించినట్లవుతుంది. ఇంటి కొనుగోలుకు రుణం ఇచ్చిన బ్యాంకుకు సదరు ఆస్తిపై హక్కు ఉంటది. కనుక అత్యవసర పరిస్థితులు ఏర్పడినా రుణం పూర్తిగా చెల్లించే వరకూ బ్యాంకు అనుమతి లేకుండా ఆ ఇంటిని అమ్మలేరు. రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత బ్యాంకు నుంచి 'నో అబ్జక్షన్ సర్టిఫికెట్' పొందితే ఇంటిపై బ్యాంకు తాత్కాలిక హక్కు కల్పిస్తుంది. ఆ తర్వాతే మీరు అవసరమైతే మీ ఇంటిని అమ్ముకోవచ్చు. ఇక ఇంటి రుణం తీసుకోవడంలో సిబిల్ స్కోర్ కీలకం. రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత మీ క్రెడిట్ స్కోర్ అప్ డేట్ అయ్యిందా? లేదా? అన్న సంగతి చెక్ చేసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే ముందుందు మీరు రుణం పొందడం కష్ట సాధ్యమవుతుందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు.

# గూగుల్ పేతో క్యాష్ బ్యాక్ ఆఫర్లు.. ఇవీ డిటైల్స్..!




ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండాల్సిందే. రోజురోజుకు పెరిగిపోతున్న టెక్నాలజీతోపాటు పలు రకాల సర్వీసులు, పనుల కోసం స్మార్ట్ ఫోన్ ఉపకరిస్తున్నది. ఫోన్ కాల్స్, మెసేజ్‌లు పంపుకోవడానికి మాత్రమే పరిమితం కాకుండా యూపీఐ ఆధారిత మొబైల్ యాప్స్ సాయంతో ఆర్థిక లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. స్మార్ట్ ఫోన్లలో గూగుల్ పే యాప్ కూడా ఉంది. దీంతో యూపీఐ లావాదేవీలు, గ్రాసరీ నుంచి అన్ని రకాల వస్తువుల కొనుగోళ్ల షాపింగ్, యుటిలిటీ బిల్లులు, గ్యాస్ సిలిండర్, నీటి బిల్లుల చెల్లింపులు, ఫోన్ రీచార్జీ తేలిగ్గా చేసేయొచ్చు. గూగుల్ పే సాయంతో యుటిలిటీ బిల్లుల చెల్లింపుతో క్యాష్ బ్యాక్ ఆఫర్లు కూడా లభిస్తాయి. గూగుల్ పేతో మనీ కూడా సంపాదించొచ్చు. ఇందుకోసం గూగుల్ ఎర్న్ మనీ ట్రిక్ ఉపకరిస్తుంది. ఈ ట్రిక్ ఎలా ఉపకరిస్తుందన్న సంగతి తెలుసుకుందామాస్మార్ట్ ఫోన్ల యూజర్లు 'గూగుల్ పే' రిఫరల్ కోడ్ వినియోగిస్తూ డబ్బు సంపాదించుకోవచ్చు. ముందుగా గూగుల్‌పే యాప్ యూజర్లు తమ గూగుల్ పే యాప్ లింక్‌ను మిత్రులు, పరిచయస్తులకు షేర్ చేస్తే.. యాప్ అందించే ఆఫర్ ప్రకారం రూ.101 నుంచి రూ.201 వరకూ క్యాష్ బ్యాక్ వస్తుంది. ఇతరులు మీ లింక్ ద్వారా గూగుల్ పే యాప్ డౌన్ లోడ్ చేసుకుని లావాదేవీలు జరిపితేనే ఈ ఆఫర్ పని చేస్తుంది. మీరు పంపిన గూగుల్ పే యాప్‌ను మీ మిత్రులు, పరిచయస్తులు వాడకపోయినా ముందు మీ ఖాతాకు రూ.200 పంపించమనండి.. తరిగి మీరు ఆ వ్యక్తికి రూ.200 పంపేయొచ్చు. అలా చేసినా మీకు రూ.101 %-% 201 క్యాష్ బ్యాక్ లభిస్తుంది. ఇలా రోజూ ఐదుగురికి గూగుల్ పే యాప్ లింక్ పంపితే రూ.500 నుంచి రూ.1000 వరకూ ఆదాయం పొందొచ్చు. గూగుల్ పే యాప్‌లో ఖాతా ప్రారంభించాలంటే మీరు తప్పనిసరిగా బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి. మీ స్మార్ట్ ఫోన్ మొబైల్ నంబర్ ను బ్యాంక్ ఖాతాకు అనుసంధానించాలి. ఏటీఎం లేదా డెబిట్ కార్డు కూడా ఉండాలి. ముందుగా గూగుల్ ప్లే స్టోర్ లోకి వెళ్లి గూగుల్ పే అని టైప్ చేసి ఎంటర్ క్లిక్ చేయాలి. అటుపై గూగుల్ పే యాప్ డౌన్ లోడ్ / ఇన్ స్టాల్ లింక్ మీద క్లిక్ చేయాలి. దీంతో స్మార్ట్ ఫోన్ లో గూగుల్ అప్లికేషన్ డౌన్ లోడ్ అవుతుంది. చివరిగా గూగుల్ పే మొబైల్ యాప్ తెరిచి ఆర్థిక లావాదేవీలు జరుపుకోవచ్చు.

# క్రమశిక్షణ పేరుతో నాలుగేళ్ల బాలుడి నోట్లో పచ్చి మిర్చీ కుక్కిన తండ్రి‌బీ ఆ చిన్నారి మృతి



రెండేళ్ల క్రితం, క్రమశిక్షణ పేరుతో తన నాలుగేళ్ల కుమారుడి నోట్లో పచ్చి మిర్చీ కుక్కి, ఆ బాలుడి మరణానికి కారణమైన సింగపూర్ వ్యక్తికి ఎనిమిది నెలల జైలు శిక్ష పడింది. ఈ ఘటన 2022 ఆగస్ట్ లో సింగపూర్ లో చోటు చేసుకుంది. బయట టాయిలెట్ కు వెళ్లాడని..చిన్న పిల్లలకు సాధారణంగా టాయిలెట్ ఉపయోగించడంపై చిన్న వయస్సు నుంచే శిక్షణ ఇస్తుంటారు. అలా తన కుమారుడికి కూడా ఆ 38 ఏళ్ల తండ్రి టాయిలెట్ ట్రైనింగ్ ఇస్తున్నాడు. 2022 ఆగస్టులో కుమారుడితో కలిసి ఆ తండ్రి సింగపూర్లోని తన ఇంట్లో ఉండగా ఈ ఘటన జరిగింది. ఆ 4 ఏళ్ల బాలుడు టాయిలెట్ ఉపయోగించకుండా, బయటే మలవిసర్జన చేశాడు. దాంతో, ఆ తండ్రికి పట్టరాని కోపం వచ్చింది. తప్పు చేసిన కొడుకును శిక్షించాలనుకున్నాడు. ఆ బాలుడు ఏడుస్తున్నా, పట్టించుకోకుండా, పచ్చి మిర్చీని బలవంతంగా ఆ బాలుడి నోట్లో కుక్కాడు. ఏడుస్తూ, ఆ బాలుడు గది అంతా పరుగులు పెట్టాడు. తన గొంతు వైపు చూపుతూ సైగలు చేస్తూ కాసేపటికి కుప్పకూలి స్పృహ కోల్పోయాడు. హుటాహుటిన ఆసుపత్రికి..తల్లి ఎంత ప్రయత్నించినా బాలుడి పరిస్థితి మెరుగుపడకపోవడంతోఅంబులెన్స్‌కోసం కాల్ చేసింది. చివరకు తండ్రి ఆ బాలుడిని ఎత్తుకుని సమీపంలోని ఫ్యామిలీ క్లినిక్ కు తీసుకెళ్లాడు. అప్పటికే చిన్నారి పల్స్, శ్వాసను కోల్పోయినట్లు సమాచారం. అనంతరం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శవపరీక్షలో మిర్చి ముక్క బాలుడి శ్వాసనాళంలో ఇరుక్కుపోయినట్లు తేలింది. ఆ బాలుడి తల్లిదండ్రులకు మరో ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ నేరంపై ఆ బాలుడి తండ్రికి స్థానిక కోర్టు 8 నెలల జైలు శిక్ష విధించింది. "మీ పిల్లలను క్రమశిక్షణలో పెట్టడానికి మీరు ఇలాంటి పద్ధతిని అవలంబించడం సరికాదు" అని శిక్ష ప్రకటిస్తూ న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.


# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. మీ కాలేయానికి ప్రమాదం పొంచి ఉన్నట్లే !



కాలేయం.. శరీరంలో అతి కీలకమైన అవయవం. ఇది అతిపెద్ద గ్రంథి. ఒక్క కాలేయమే దాదాపు అయిదొందల విధులు నిర్వర్తిస్తుంది. చర్మం తరువాత ఒక్క కాలేయానికే పునరుత్పత్తి సామర్థ్యంఉంది. దాదాపు డెబ్బయి అయిదు శాతం దెబ్బతిన్నా కూడా.. తక్కిన పావు భాగంతోనే కాలేయం తన విధులను నిర్వహించగలదు. అంతేకాదు, ఆరోగ్యకరమైన జీవనశైలితో శిథిలమైన భాగాన్ని తిరిగి అభివృద్ధి చేసుకోగల అసాధారణ శక్తి కాలేయానికి ఉంది. మనిషి మరణించే వరకూ ఆ పునరుత్పాదక శక్తి కొనసాగుతుంది. అంటే కాలేయం తనకు నష్టం కలిగిస్తున్న అలవాట్లు, వ్యాధులను గుర్తించి.. ఆ లోపాల్ని సరిదిద్దుకోవడానికి మనిషికి అవకాశం ఇస్తుందన్నమాట. అయితే కాలేయ కణాలు మొత్తం దెబ్బతిన్నప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా చేజారుతుంది. కాలేయానికి ఉన్న ప్రత్యేక శక్తి కూడా పనికి రాకుండా పోతుంది. మద్యపాన వ్యసనం, హెపటైటిస్-బి, సి వైరస్ ఇన్ఫెక్షన్ల వల్ల ఎక్కువమందికి కాలేయ వ్యాధులు దాపురిస్తున్నాయి. ఆ రుగ్మతకు సంకేతంగా మొదట కామెర్ల వ్యాధి సోకుతుంది. దాన్ని గుర్తించి వెంటనే చికిత్స చేయించుకోవాలి. లేదంటే, అది కాస్త ముదిరి కాలేయం పనితీరు తీవ్రంగా దెబ్బతింటుంది.

## తొలిదశలోనేజి

వీటిలో హెపటైటిస్- ఎ, ఇ వైరస్‌ల వల్ల వచ్చే కామెర్లు మరీ ప్రమాదకరం. హఠాత్తుగా మరణం ముంచుకొస్తుంది. కలుషితమైన నీళ్లు, ఆహారం నుంచి హెపటైటిస్-ఎ, ఇ వైరస్‌లు శరీరంలో ప్రవేశిస్తాయి. దీర్ఘకాలంపాటు మితిమీరిన మద్యపానం అలవాటు.. కాలేయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. దీంతో, లివర్ సిరోసిస్ వ్యాధి వస్తుంది. ఊబకాయం కూడా కాలేయ వ్యాధులకు కారణం అవుతున్నది. ఫ్యాట్ సిరోసిస్ లేదా నాన్ ఆల్కహాలిక్ స్టియటోహెపటైటిస్ ఏర్పడుతుంది. ప్రస్తుతం కాలేయ సమస్యలతో వస్తున్న వారిలో దాదాపు సగం మందిలో ఈ ఫ్యాట్ సిరోసిస్ వ్యాధే కనిపిస్తున్నది. ఫ్యాట్ సిరోసిస్ బి, సి దశ ప్రారంభంలో కాలేయ కణాలు చాలావరకు పనిచేయలేని స్థితికి చేరుకుంటాయి. ఇక పిల్లల్లో కనిపించే కాలేయ వ్యాధులు చాలావరకు పుట్టుకతో వస్తున్నవే. శరీరధర్మాలకు సంబంధించినవే. విల్సన్ డిసీజ్, బైల్ డక్ట్స్ లేకపోవటం, కురుపులు వంటి సమస్యలు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ సమస్యలు ఉన్న పిల్లల కాలేయం భవిష్యత్తులో పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకుంటుంది. కాలేయం దెబ్బతినటం ఓ ప్రమాద సంకేతం. ముందుగానే గుర్తించగలిగితే క్యాన్సర్ సహా వివిధ కాలేయ వ్యాధులను ఔషధాలతో నయం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే మాత్రం పరిస్థితి చేజారిపోతుంది. కాలేయ వ్యాధులు సోకినా కూడా.. ఆ లక్షణాలు బయటపడటానికి పది నుంచి ఇరవై సంవత్సరాల సమయం పడుతుంది. ఈ సుదీర్ఘ కాలంలో కాలేయ కణాలు క్రమంగా మృతిచెందుతూ వస్తాయి. దీంతో 'లివర్ స్కార్' ఏర్పడుతుంటుంది. ఇది కాలేయాన్ని పూర్తిగా కప్పేసేటప్పటికి రోగలక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. అప్పటికే వ్యాధి ముదిరిపోయి ఉంటుంది. ఈ పరిస్థితికి చేరేలోగా కాలేయానికి కష్టాలు మొదలైపోతాయి. ఆ సంకేతాలూ కనిపిస్తాయి. కళ్లు పచ్చబడతాయి. దురద బాధపెడుతుంది. ఆకలి మందగిస్తుంది. నీరసంగా ఉంటుంది. ఎప్పుడూ నిద్రమత్తే. కడుపులో వికారంగా అనిపిస్తుంది. ఏకాగ్రత కుదరదు. జ్ఞాపకశక్తి మందగిస్తుంది. చివరికి కోమాలోకి జారిపోతారు. కాలేయ క్యాన్సర్ అంటే ఇదివరకు డాక్టర్లలో కూడా దాదాపు 90 శాతం మందికి మరణమే అనే భావన ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. అత్యాధునిక సర్జరీతో క్యాన్సర్ కణుతులను పూర్తిగా తొలగించటం సాధ్యమవుతున్నది. కణితి 3- 5 సెంటీమీటర్లు ఉంటే ఆర్ఎఫ్ఏ, టీఏసీఈ వంటి సర్జరీయేతర చికిత్స చేస్తారు. వీరిలో 90 శాతం మంది కోలుకుంటారు. అయితే వీరికి రెండు మూడేండ్లలో మళ్లీ కాన్సర్ వచ్చే ముప్పు ఉంటుంది. అందువల్ల క్రమం తప్పకుండా డాక్టర్‌కు చూపించుకుంటూ ఉండాలి. అవసరమైతే ఆ చికిత్సలను కొనసాగించి క్యాన్సర్ కణుతులను అదుపుచేస్తారు. 'బి' నుంచి తరువాతి స్థాయికి మారుతున్న స్థితిలో వచ్చినవారికి, 'సి' చైల్డ్ స్థాయి పూర్తిగా ముదరని దశలో వచ్చిన వారికి కాలేయ మార్పిడి చేయడం ద్వారా ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చు. ఇలాంటి కేసులలో తొంభై అయిదు శాతం వరకు కాలేయ మార్పిడి సర్జరీలు విజయవంతం అవుతున్నాయి. ఇటీవలి కాలంలో కాలేయ వ్యాధుల చికిత్స ఆధునికతను సంతరించుకుంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శక్తిమంతమైన మందులు, కచ్చితమైన శస్త్రచికిత్సలు, కాలేయ



మార్పిడి సర్జరీలు ఎక్కువ శాతం విజయవంతం అవుతుండటం కాలేయ వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కలిగిస్తున్నాయి. వివిధ కారణాలతో కాలేయం పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకున్నప్పుడు రోగి ప్రాణాలను కాపాడేందుకు కాలేయ మార్పిడి ఒక్కటే మార్గాంతరం. పాడైన కాలేయాన్ని తీసేసి.. ఆ స్థానంలో ఆరోగ్యకరమైన కాలేయాన్ని అమర్చటానికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ చేస్తారు. దీనిలో దాత నుంచి మొత్తం కాలేయాన్ని కానీ లేదా కొంతభాగాన్ని కానీ సేకరించి అమరుస్తారు. చాలా సందర్భాల్లో అవయవదానానికి అంగీకరించిన వ్యక్తి మృతిచెందిన వెంటనే సేకరించిన కాలేయంతోనే మార్పిడి చేస్తుంటారు. కొన్ని సందర్భాల్లో రక్తం గ్రూపు కలిసిన కుటుంబసభ్యులు, బంధువులు తమ కాలేయంలో నాలుగో వంతు భాగాన్ని దానం చేస్తున్నారు. ఈ విధంగా కాలేయంలో కొంతభాగాన్ని తెంచుకున్నప్పటికీ దాతలు మిగిలిన భాగంతో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలుగుతారు. కోల్పోయిన భాగం కొద్ది వారాల్లోనే పూర్వపు పరిమాణానికి పెరుగుతుంది. అదే సమయంలో స్వీకర్తలో కూడా కాలేయం పూర్తిస్థాయికి ఎదుగుతుంది. మార్పిడి రెండు రకాలుఅయితేమద్యపానం, డ్రగ్స్‌కు అవాటుపడిన, ఇన్ఫెక్షన్స్, గుండె ఊపిరితిత్తులు-నాడీ సంబంధిత వ్యాధులు ఉన్నవాళ్లు కాలేయ దానానికి అనర్హులు. ఇలాంటి ఆరోగ్య సమస్యలు లేని యాభై ఏండ్ల లోపు రక్త సంబంధీకులు ఎవరైనా కాలేయ దానం చేయవచ్చు. బంధువులు ముందుకు రాకపోయినా, వచ్చినవాళ్లు ఆరోగ్యపరంగా అర్హులు కాకపోయినా.. కాలేయ మార్పిడి అవసరమైన వారు 'జీవన్‌దాన్' పథకం కింద పేరు నమోదు చేయించుకోవాలి. అంటే కాలేయ మార్పిడికి రెండు పద్ధతులు ఉన్నాయన్న మాట. మొదటిది, జీవించి ఉన్న దాత శరీరం నుంచి సేకరించిన దాన్ని అవసరమైన వారికి అమర్చటం. రెండోది బ్రెయిన్‌డెడ్ అయినవారి నుంచి సేకరించడం. కాలేయం అందుబాటులోకి వచ్చిన వెంటనే వ్యాధిగ్రస్తుడిని ఆపరేషన్‌కు సిద్ధంచేస్తారు. బంధువు (లైవ్ డోనార్) నుంచి కాలేయం తీసుకుంటున్న పక్షంలో వేర్వేరు ఆపరేషన్ థియేటర్లలో ఒకేసారి



ఇద్దరికీ సర్జరీ చేస్తారు. అదే బ్రెయిన్‌డెడ్ వ్యక్తి నుంచి సేకరిస్తున్నట్లయితే ఆ కాలేయం రాగానే శస్త్రచికిత్స మొదలుపెడతారు. ఆపరేషన్ పూర్తికావటానికి నాలుగు నుంచి పద్నాలుగు గంటల సమయం పడుతుంది. ఒక డాక్టర్ల బృందం వ్యాధిగ్రస్తుడి శరీరం నుంచి పనిచేయని కాలేయాన్ని తీసివేస్తుంటే మరో బృందం మంచి కాలేయాన్ని మార్పిడికి సిద్ధం చేస్తుంటుంది. ఇవి పూర్తికాగానే ఆరోగ్యవంతమైన కాలేయాన్ని వ్యాధిగ్రస్తుడిలో అమర్చే సర్జరీ జరుగుతుంది. ఆరోగ్యవంతమైన దాన్ని అమర్చి రక్తనాళాలు, బైల్ డక్ట్స్‌ను కలిపిన వెంటనే కొత్త కాలేయంలోకి రక్తప్రవాహం ప్రారంభమవుతుంది. ఇలా అమర్చిన కాలేయాన్ని రిజెక్షన్ (కొత్తగా అమర్చిన అవయవాన్ని శరీరం తిరస్కరించి రోగనిరోధక వ్యవస్థ దానిపైన దాడిచేయటం) నుంచి కాపాడి, కొత్త వ్యక్తి శరీరంతో సర్దుకుపోయేందుకు డాక్టర్లు ఇంజక్షన్లు, ఇతర మందులు ఇస్తారు. రక్తస్రావం, సంక్రమణ వ్యాధుల నుంచి కాపాడతారు. అదే సమయంలో మార్చిన కాలేయాన్ని కాపాడుకుంటూ అది సరిగ్గా పనిచేసేట్లు చూసుకోవటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను మార్పిడి చేయించుకున్న వ్యక్తికి, కుటుంబానికి తెలియజేస్తారు. కాలేయ మార్పిడి చేయించుకున్న వారు పూర్తిగా కొలుకున్న తరువాత కొద్దివారాలు విశ్రాంతి తీసుకుని తమ జీవితాన్ని తిరిగి ప్రారంభించగలుగుతారు. ముందస్తు పరీక్షలుమద్యపాన వ్యసనపరులు, వైరస్ వ్యాధులు సోకినవారు, ఫ్యాటీలివర్ వ్యాధిగ్రస్తులు లివర్ స్కార్ లక్షణాలు పూర్తిగా బయటపడే దాకా వేచి ఉండకుండా.. ముందస్తు పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. రక్తపరీక్ష, ఫైబ్రోస్కాన్ (ట్రాన్సియెంట్ ఎలాస్టోగ్రఫీ) ద్వారా కాలేయ క్యాన్సర్‌ను తొలిదశల్లోనే గుర్తించవచ్చు. ఇక వివిధ వ్యాధుల వల్ల కాలేయానికి జరిగిన నష్టాన్ని బట్టి ఆ తీవ్రతను మూడు దశలుగా గుర్తిస్తారు. వీటిని ఎ, బి, సి.. 'చైల్డ్ పగ్ స్టేజెస్'గా వర్గీకరించారు. 'ఎ' చైల్డ్ దశలోనే డాక్టర్‌ను సంప్రదిస్తే మందులతో, అలవాట్లలో మార్పులతో చికిత్సచేసి పూర్తి సాధారణ పరిస్థితికి తీసుకురావచ్చు. మొదటి రెండు (ఎ, బి చైల్డ్ స్టేజెస్ ) దశల్లో కాలేయం చాలా వరకు తిరిగి కోలుకోవటానికి అవకాశం ఉంటుంది. పరిస్థితి పూర్తిగా విషమించిన దశతో పోలిస్తే మొదటి దశలో చికిత్సకు అయ్యే ఖర్చు పది శాతాన్ని మించదు. దురదృష్టవశాత్తు మనదేశంలో కాలేయ వ్యాధిగ్రస్తులలో అత్యధికులు 'బి' నుంచి 'సి' చైల్డ్ స్టేజికి మారేదశలో, 'సి' చివరి దశలో ఆస్పత్రులకు వస్తున్నారు.

# మాళవిక ఇలా కూడా భలే ఉందే






టాలీవుడ్‌లో రాజాసాబ్ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతున్న ముద్దుగుమ్మ మాళవిక మోహనన్. ఈమె ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలం అవుతుంది. పలు సార్లు తెలుగు సినిమాల్లో నటించే అవకాశాలు వచ్చాయట. కానీ పెద్ద సినిమాతో ఎంట్రీ ఇవ్వాలనే ఉద్దేశంతో ఇన్నాళ్లు వెయిట్ చేసింది. ఇన్నాళ్ల ఎదురు చూపులకు ఫలితం దక్కింది. బాలీవుడ్‌లోనూ పాపులారిటీ సొంతం చేసుకునే విధంగా రాజాసాబ్ సినిమాలో కనిపించబోతుంది. ఇటీవల విడుదలైన రాజాసాబ్ టీజర్‌లో మాళవిక మోహన్ పాత్ర అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కాస్త హ్యూమర్ ఉన్న పాత్రగా తెలుస్తోంది. తప్పకుండా మాళవిక టాలీవుడ్‌లో సాలిడ్ ఎంట్రీ ఇవ్వబోతుంది.సినిమాలతో పాటు అందాల ఆరబోత ఫోటో షూట్స్‌తో ఎప్పుడూ వార్తల్లో ఉంటుంది. సోషల్ మీడియాలో 43 లక్షల మంది ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మాళవిక మోహన్ రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఎక్కువగా స్కిన్ షో ఫోటోలు షేర్ చేయడంతో చాలా మంది ఈమెను అలాగే ఇష్టపడుతూ ఉంటారు. మాళవిక స్కిన్ షో చేస్తేనే బాగుంటుంది అంటూ చాలా మంది కామెంట్ చేస్తూ ఉంటారు. కానీ తాజాగా ఈమె లిఫ్ట్‌లో దిగిన సెల్ఫీని షేర్ చేసింది. స్కిన్ షో చేస్తేనే కాకుండా ఇలా సింప్లీ సూపర్ లుక్‌తోనూ మాళవిక మోహనన్ ఆకట్టుకుంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫోటో వైరల్ అవుతోంది.లిఫ్ట్‌లో ఉన్న ఫోటోను షేర్ చేసిన మాళవిక మోహనన్ హలో హైదరాబాద్, ఈసారి మనం కలిసేందుకు కాస్త ఎక్కువ సమయం పట్టవచ్చు అన్నట్లుగా పోస్ట్ చేసింది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం రాజాసాబ్ సినిమా చివరి దశ షూటింగ్ కోసం ఆమె హైదరాబాద్‌కి వచ్చింది. తన షూటింగ్‌ను ముగించుకున్న మాళవిక రిటర్న్ అవుతున్న సమయంలో ఈసారి హైదరాబాద్ రావడంకు కాస్త ఎక్కువ సమయం పట్టవచ్చు అన్నట్లుగా కామెంట్ చేసింది. ఎందుకంటే రాజాసాబ్ సినిమా డిసెంబర్‌లో విడుదల కాబోతుంది. సినిమా ప్రమోషన్ కోసం మాళవిక మోహనన్ తిరిగి హైదరాబాద్ వచ్చే అవకాశం ఉంది. అందుకే ఈసారి ఆలస్యం అవుతుందని ముందే చెప్పింది.మాళవిక మోహనన్ ఏ ఫోటోలు షేర్ చేసినా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. స్కిన్ షో చేయకున్నా కూడా ఇలా సింప్లీ సూపర్‌గా ఉందంటూ చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వైట్ కలర్ టాప్‌ను, బ్లేజర్‌ను ధరించిన మాళవిక మోహనన్ పింక్ కలర్ పాయింట్‌ను ధరించింది. సింప్లీ సూపర్ లుక్‌లో మాళవిక మోహనన్ ఆకట్టుకుంది. సాధారణంగా హీరోయిన్స్ ఇలాంటి ఫోటోలను షేర్ చేస్తే జనాలు పెద్దగా పట్టించుకోరు. కానీ మాళవిక మోహనన్ మాత్రం ఎప్పటికప్పుడు తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ, ఇలాంటి ఫోటోలతోనూ ఆకట్టుకుంటూ ఉంటుంది. అందుకే మాళవిక మోహనన్ ఇలా కూడా భలే ఉంది అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు.

## చివరికి గాయకుడు కం నటుడికి ఈ దుస్థితి



'సర్దార్జీ 3'లో పాకిస్తానీ నటి హనియా అమీర్‌కి అవకాశం కల్పించిన దిల్జీత్ దోసాంజ్ భారతదేశంలో తీవ్ర పరిణామాల్ని ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అతడు తన సినిమా సర్దార్జీ 3ని ఇండియాలో రిలీజ్ చేయలేకపోయాడు. అతడిపై పలు హిందూ సంఘాలు తీవ్రంగా ఫిర్యాదు చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అతడు సన్నీడియోల్ బార్డర్ 2 నుంచి తప్పుకున్నాడు! అంటూ ప్రచారం సాగుతోంది.అయితే ఈ పుకార్లను దిల్జీత్ కొట్టి పారేసాడు. తాజా వీడియోలో దోసాంజ్ ఒక బ్యాచ్ తో ఆర్మీ చిహ్నం ఉన్న సూట్ ధరించి వానిటీ వ్యాన్ నుండి దిగుతున్నాడు. కెమెరాలు పూర్తి స్థాయి నృత్య సన్నివేశాన్ని షూట్ చేస్తుంటే, అతడు సెట్‌లోకి వెళ్తాడు, టైటిల్ ట్రాక్ %-%సందేసే ఆతే హై%-% నేపథ్యంలో ప్లే అవుతోంది. ఈ క్లిప్ %-%బోర్డర్ 2%-% అనే టైటిల్‌తో ముగుస్తుంది. సన్నీ డియోల్, వరుణ్ ధావన్, అహన్ శెట్టిలతో పాటు దిల్జిత్ ఇందులో కీలక పాత్రలో నటించాడు.మొత్తానికి దిల్జీత్ తనను ప్రతిష్ఠాత్మక చిత్రం బార్డర్ 2 నుంచి తొలగించలేదని నిరూపించేందుకు చేయని ప్రయత్నం లేదు. ఇప్పుడు అతడు షేర్ చేసిన వీడియో ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. పహల్గామ్ లో ఉగ్రదాడుల తర్వాత పాకిస్తాన్ ఆర్టిస్టుల కష్టాలు మొదలయ్యాయి. వారికి భారతీయ సినీపరిశ్రమల్లో అవకాశాలు లేవు. అయితే పాకిస్తానీ నటికి అవకాశం కల్పించిన దిల్జీత్ ను సినిమా నుంచి తొలగించాల్సిందిగా ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్ బోర్డర్ 2 నిర్మాతలకు అధికారికంగా పిటిషన్ వేసింది. దిల్జీత్ ని బహిష్కరణకు గురైన నటుడు అంటూ ఈ లేఖలో పేర్కొనడమే గాక అతడికి సహకరించవద్దని కోరారు. అయితే దీనికి సంఘం ఒప్పుకోలేదు. అప్పటికే చిత్రీకరణ పూర్తయిన సినిమా నుంచి ఆర్టిస్టును అర్థాంతరంగా తొలగించడం కుదరదని స్పందించింది. దిల్జిత్ క దాదాపు తొమ్మిది నెలల క్రితం టీమ్ లో చేరాడని ధృవీకరించారు.

## అందరూ లీలగానే... అందుకే అవకాశాలు వదిలేసా!



కాంతార తో వెలుగులోకి వచ్చిన కన్నడ బ్యూటీ సప్తమీగౌడ గురించి పరిచయం అవసరం లేదు. తొలి సినిమాలో నేచురల్ బ్యూటీతో అలరించింది. లంగావోణీ దుస్తుల్లో క్రేజీ బ్యూటీగా పాపులర్ అయింది. 'కాంతార' పాత్రలోనూ కాస్త బోల్డ్‌నెస్ హైలైట్ అయింది. సహజంగా బోల్డ్ సన్నివేశాల్లో సౌత్ నటులు కనిపించడం చాలా అరుదు. సీన్ డిమాండ్ చేస్తే తప్ప అలాంటి ఛాన్స్ తీసుకోరు.ఆ రకంగా సప్తమీ గౌడ హైలైట్ అయింది. కాంతార హిట్ తర్వాత బాలీవుడ్..టాలీవుడ్ లో ఛాన్స్ లందు కుంది. ప్రస్తుతం తెలుగులో నితిన్ హీరోగా నటించిన తమ్ముడులో నటించింది. ఇదే అమ్మడికి తొలి తెలుగు సినిమా. ఈ సినిమా సహా బాలీవుడ్ లో థామాలో నటిస్తోంది. ఇవిగాక కన్నడ సహా ఇతర పరిశ్రమాలో చాలా అవకాశాలు వదులుకున్నట్లు సప్తమీగౌడ రివీల్ చేసింది.కాంతార సక్సెస్ తర్వాత చాలా సినిమాల్లో హీరోయిన్ పాత్రలు వచ్చాయంది. కానీ అవన్నీ కూడా కాంతార తరహా పాత్రలనే పోలి ఉన్నాయని..ఆ కారణంగానే వదులుకున్నట్లు తెలిపింది. ఒకసారి చేసిన పాత్రను మళ్లీ చేయడం వలన ఉపయోగం ఏంటి? మహా అయితే పారితోషికం అందుకుంటాం. అంతకు మించి ఆ సినిమా ద్వారా తనకు వచ్చే గుర్తింపు అంటూ ఏదీ ఉండదని అభిప్రాయపడింది.సరిగ్గా అదే సమయంలో %-%తమ్ముడు కథ తన వద్దకు రావడం..పాత్ర డిఫరెంట్ గా ఉండటంతో వెంటనే అంగీకరించినట్లు తెలిపింది. పాత్రకు సరిపోతానా? లేదా? అని లుక్ టెస్ట్ నిర్వహించి ఎంపిక చేసారు. నన్ను తప్ప మరో నటిని వాళ్లు కూడా చూడలేదు. ఈ పాత్ర కోసం గుర్రపు స్వారి నేర్చుకోవాలన్నారు. మొదట కాస్త భయమేసినా ధైర్యంగా నేర్చుకున్నానునని తెలిపింది. అలాగే %-%పుష్ప%-% సినిమలో రష్మికా మందన్నా పోషించిన శ్రీవల్లి లాంటి పాత్ర పోషించాలని ఉందంది. విభిన్నమైన పాత్రలు చేయడానికి ఏమాత్రం వెనకడుగు వేయనని తెలిపింది.

## విఘ్నేష్ తో విసిగిపోయిన నయనతార.. నిజమెంత?



లేడీ సూపర్ స్టార్ నయనతార కెరీర్ పరంగా ఎంతో గొప్ప స్థాయికి చేరుకున్నారనే సంగతి ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. కెరీర్ పరంగా ఎంత గొప్ప స్థాయిలో ఉన్నప్పటికీ నయనతార మాత్రం ఎప్పుడూ ఏదొక వివాదంలో చిక్కుకుంటూనే ఉంటారు. గత మూడేళ్ల కిందట విఘ్నేష్ శివన్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న నయనతార ఆ తర్వాత సరోగసి ద్వారా ఇద్దరు కవలలకు తల్లి కూడా అయ్యారు.రీసెంట్ గా వీరి పెళ్లి రోజును విదేశాల్లో జరుపుకోగా దానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలను కూడా చూశాం. వీరిద్దరి మధ్య ఉండే బంధాన్ని చూసి నెటిజన్లు కపుల్ గోల్స్ అంటూ ఎన్నో వీడియోలను కూడా షేర్ చేస్తూ ఉంటారు. అలాంటి వీరిద్దరూ విడిపోతున్నారని సడెన్ గా వార్తలు రావడంతో మరోసారి నయనతార- విఘ్నేష్ పేర్లు వివాదంలోకి వచ్చాయి.బుధవారం రోజున ఉన్నట్టుండి నయనతార ఇన్‌స్టా స్టోరీ గా ఓ ఫోటోను ఎడిట్ చేసి ఆ స్క్రీన్ షాట్ ను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఆ స్క్రీన్ షాట్ లో విఘ్నేష్ చేసిన పనుల వల్ల తాను విసుగు చెందినట్టు నయనతార రాసినట్టు ఉంది. వైరల్ అయిన ఫోటోలో నయనతార ఇన్నాళ్లూ ఎంత బాధ పడిందోననే విషయాలను రాసుకొచ్చినట్టు కనిపిస్తోంది.ఓ తెలివితక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకుంటే ఆ పెళ్లి కచ్చితంగా పొరపాటే అవుతుందని, మీ భర్త పనులకు మీరు బాధ్యత వహించాల్సిన పన్లేదని, ఎందుకంటే మగాళ్లు ఎప్పుడూ పెద్దగా ఎదగరని, ఇక తనను ఒంటరిగా వదిలేయడం మంచిదని, మీ అందరితో నేను చాలా విసిగిపోయానని ఆ పోస్ట్ లో నయన్ పోస్ట్ చేసినట్టు ఎవరో కావాలని ఎడిట్ చేసి దాన్ని వైరల్ చేశారు.ఈ ఫోటో ఫేక్ అయినప్పటికీ చాలా మంది దాన్ని నిజమని నమ్మి విఘ్నేష్, నయన్ మధ్య చాలా సమస్యలున్నాయనుకుంటున్నారు. కొందరైతే ఈ విషయంలో విఘ్నేష్ శివన్ ను ట్రోల్ చేయడం కూడా మొదలుపెట్టారు. అయితే ఈ ఫోటో వందకి వంద శాతం నకిలీనేనని తెలియడంతో వారి ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. నయనతార బుధవారం రోజు తన ఇన్‌స్టాలో అలాంటి స్టోరీలేమీ పోస్ట్ చేయలేదు.

## డేటింగులు పరిణతితో ఆలోచించేలా చేసాయి: సారా అలీఖాన్



బోయ్ ఫ్రెండ్ ని ఎలా ఎంపిక చేసుకోవాలో నేటితరం అమ్మాయిలకు తెలిసింది తక్కువే. అయితే అలాంటి వారికి సారా అలీఖాన్ ఇచ్చిన సలహాలు చాలా రకాలుగా సహకరిస్తాయి. ఇంతకీ సారా ఏం చెప్పింది? అంటే.. తన గతానుభవాల నుంచి అసలు బోయ్ ఫ్రెండ్ ని అమ్మాయిలు ఎలా అర్థం చేసుకోవాలో చక్కగా చెప్పింది.కొంత విరామం తర్వాత అనురాగ్ బసు -మెట్రో ఇన్ డినో-తో సారా తిరిగి తెరపైకి వచ్చింది. ప్రజాదరణ పొందిన -లైఫ్ ఇన్ ఎ మెట్రో-కు ఇది సీక్వెల్. ఈ సీక్వెల్ లో సారా నటనకు ప్రశంసలు కురుస్తున్నాయి. తాజా ఇంటర్వ్యూలో తాను ప్రస్తుతం ఒంటరిగా ఉన్నానని సారా చెప్పింది. మోడ్రన్ లవ్ అనేక సమస్యలతో కూడకున్నదని సారా చెప్పింది. నేడు ప్రేమకు కొరత ఉందని కూడా అంది. తన గత సంబంధాలు తనను పరిణతి ఉన్న అమ్మాయిగా తయారు చేసాయని చెప్పింది.అలాగే ప్రేమ భాష గురించి సారా ఆసక్తికరంగా వివరించింది. నిజానికి ప్రేయసి- ప్రియుడు వారి భావాలను వ్యక్తపరిచే విధానం వేరుగా ఉంటుంది. ప్రతి ఒక్కరికి వారి సొంత మార్గాలు ఉంటాయి. మీ ప్రేమ భాష మీ భాగస్వామి సరిపోలకపోవచ్చు. కానీ ఎవరికి వారు తమకు తెలిసిన మార్గంలో తమ వంతు కృషి చేస్తున్నారని అర్థం చేసుకోవాలి అని సారా అన్నారు. అయితే తన పాత బోయ్ ఫ్రెండ్స్ ని పోలి ఉండని వ్యక్తి కోసం వెతుకుతానని సారా చెప్పింది.భాగస్వాములు ఆర్థికంగా ఖర్చు విషయంలో షేర్ చేసుకోవాలని కూడా సారా తెలిపింది.ఏదైనా డేటింగ్ యాప్‌లలో ఉన్నారా? అని ప్రశ్నించగా, తాను ఎప్పుడూ డేటింగ్ యాప్‌ను ఉపయోగించలేదని కొందరు ఉపయోగించడం బాగానే ఉన్నా కానీ ప్రతిదీ డిజిటల్‌గా మారిన ప్రపంచంలో, భాగస్వామిని కలవడం కూడా డిజిటల్‌గా మారితే అది నాకు సరదా ఇవ్వదు! అని సారా చెప్పింది. సారా చెబుతున్న దానిని బట్టి తనతో డేటింగ్ చేసిన సుశాంత్ సింగ్ రాజ్ పుత్, కార్తీక్ ఆర్యన్ గురించి రాంగ్ సైడ్ చెబుతున్నట్టే అనిపిస్తోంది.

## సూదికి దారి ఇవ్వకుండా దారం ఎలా దూరుతుంది!

సినిమా ఇండస్ట్రీలో లైంగిక వేధింపుల అంశం ఎప్పటికప్పుడు చర్చకొస్తూనే ఉంది. ఇప్పటికే ఎంతో మంది నటీమణులు ఈ అంశంపై బహిరంగంగా మీడియా ముందుకొచ్చి మాట్లాడారు. ఇండస్ట్రీలో వేధిం పులు ఎలా ఉంటాయి? కాస్టింగ్ కౌచ్ పేరుతో వ్యవహరించే తీరును చాలా మంది నటీమణులు వెల్ల డించారు. తాజాగా ఈ అంశంపై టాలీవుడ్ సీనియర్ నటి సుధ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.గోడకు బంతి ఎంత బలంగా తాకితే అంతే వేగంతో తిరిగి వస్తుంది. అలాగే మన ప్రవర్తనను బట్టే ఎదుట వారి స్పందనా ఉంటుంది. అవకాశం ఇస్తేనే వాళ్లు కూడా అడ్వాంటేజ్ తీసుకోవాలని చూస్తారన్నారు. సూదికి దారి ఇవ్వకుండా దారం ఎలా దూరుతుంది. ఇలాంటి విషయాల్లో ఇరువైపుల నుంచి విన్న తర్వాతే ఒక నిర్ధారణకు రావాలి. ఒకరి మాటనే నమ్మి అదే నిజం అంటే ఎలా? ఒకరి మాటతోనే దోషీగా నిర్ధారించడం భావ్యం కాదు. రెండు వైపులా పిలిచి మాట్లాడితే నిజానిజాలు తేలిపోతాయి కదా.నా అభిప్రాయం అన్నది ఓల్డ్ స్కూల్ లా అనిపించినా? దీనిపై విమర్శలొచ్చినా నేను వాటిని పట్టించు కోనన్నారు. ఇలా ఉండటమే తనకు ఇష్టమన్నారు.కొన్ని సంఘటనలు జరిగిన వెంటనే స్పందించకుండా, ఏళ్ల తర్వాత బయటకు వచ్చి మాట్లాడటం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. అప్పటి పరిస్థితుల కారణంగా చెప్పలేకపోయినా? ఘటన జరిగిన కొన్ని నెలలకైనా బయటకు తెచ్చే ప్రయత్నం చేయాలి.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.